www.prajanaava.in

Telugu Daily

ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల రూ.5.00

Published from: **Hyderabad, Rangareddy, Karimnagar** Circulated to: **Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad**

హైదరాబాద్ | సంపుటి 01 | సంచిక: 186 | మంగళవారం | 30 జూన్, 2026

ప్రజానావ ప్రతి అక్షరం జనం కోసం..

పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

C : 99484 33277 / 9014966169



మూడేళ్ల చిన్నారిపై హత్యాచారం కేసులో నిందితుడికి ఉరి

• పుణె ప్రత్యేక పోక్సో కోర్టు సంచలన తీర్పు • అత్యంత అరుదైన కేసుగా అభివర్ణించిన న్యాయస్థానం

• అతడు సమాజానికే ముప్పు అంటూ ఘాటు వ్యాఖ్యలు • ఘటన జరిగిన 60 రోజుల్లోనే విచారణ పూర్తి

ప్రజానావ, ముంబై: మహారాష్ట్రలోని పుణె జిల్లాలో మూడేళ్ల చిన్నారిని అపహరించి హత్యాచారం చేసిన భీంరావ్ కాంబ్లే (65)కు ప్రత్యేక పోక్సో కోర్టు సోమవారం ఉరి శిక్ష విధించింది. ఈ కేసును అత్యంత అరుదైన వాటిలో అత్యంత అరుదైనది (రేరెస్ట్ ఆఫ్ ది రేర్)గా అభివర్ణించిన కోర్టు.. నిందితుడి చర్యలు అమానుషం, అత్యంత క్రూరమని, అతడు సమాజానికే ముప్పుగా మారాడని తీవ్రంగా వ్యాఖ్యానించింది. ఈ ఏడాది మే 1న పుణె జిల్లా భోర్ తాలూకాలోని నస్రాపూర్ గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుంది. చిన్నారిని తినుబండారాలు ఇస్తానని, కొత్తగా పుట్టిన దూడను చూపిస్తానని నమ్మబలికిన నిందితుడు పశువుల కొట్టం సమీపంలోని ఓ షెడ్డు వద్దకు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు విచారణలో తేలింది. జూన్ 25న నిందితుడిని దోషిగా నిర్ధారించిన కోర్టు, కేవలం 60 రోజుల్లోనే శిక్షను ఖరారు చేసింది. శిక్ష ఖరారు సందర్భంగా నిందితుడి వయస్సును దృష్టిలో ఉంచుకొని కనికరం చూపాలని అతడి పక్షం న్యాయవాదులు వాదనలు వినిపించినా, అదనపు న్యాయమూర్తి ఎస్.ఆర్. సాలుంఖే తిరస్కరించారు. 65ఏళ్ల వయస్సులోనూ అతడి కామవాంఛ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుందని, అమాయక చిన్నారిపై అమానుషంగా ప్రవర్తించాడని పేర్కొన్నారు. ఇలాంటి నేరానికి యావజ్జీవ కారాగార శిక్ష కూడా తగినది కాదు. చట్టం ప్రకారం విధించగల అత్యంత కఠిన శిక్ష ఉరిశిక్షే అని తీర్పులో స్పష్టం చేశారు.

సమాజానికి ప్రమాదకర వ్యక్తి

నిందితుడిపై గతంలోనూ వృద్ధ మహిళ, ఓ బాలికపై దాడులతో పాటు ఇతర నేరాల కేసులు నమోదైనట్లు ప్రాసిక్యూషన్ కోర్టుకు వివరించింది. అతడిలో సంస్కరణకు అవకాశం లేదని, సమాజానికి ప్రమాదకర వ్యక్తిగా మారాడని వాదించింది. ఈ వాదనతో ఏకీభవించిన కోర్టు, బీఎన్ఎస్‌తో పాటు పోక్సో చట్టంలోని మూడు ప్రధాన నేరాలకు మరణదండన విధించింది. ఈ తీర్పును మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వాగతించారు. కేవలం రెండు నెలల్లోనే దర్యాప్తు, విచారణ పూర్తి చేసి మరణదండన విధించడం వేగవంతమైన న్యాయ ప్రక్రియకు కొత్త ప్రమాణంగా నిలిచిందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా ఈ తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు.



సింధూర్ వీరులకు సైనిక పురస్కారాలు

• రాజీవ్ ఘాయ్, అవధేశ్ కుమార్ భారతికి సర్వోత్తమ్ యుద్ధ సేవా మెడల్

• నౌకాదళాధిపతి కృష్ణ స్వామినాథన్‌కు పరమ్ విశిష్ట సేవా మెడల్

6

రాష్ట్రంలో 1.73 కోట్ల ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ

• గడువులోగా 100శాతం పంపిణీ పూర్తి చేయాలి: సీఈఓ ఆదేశం

2

రాహుల్ గాంధీ పార్ట్ టైం లీడర్

కాంగ్రెస్‌లో నెహ్రూ, గాంధీ కుటుంబాలకే గౌరవం



• మాజీ ప్రధాని పీవీకి తగిన గుర్తింపు ఇవ్వలేదు

• ఆయన భౌతికకాయాన్ని కనీసం ఏఐసీసీ కార్యాలయంలోనూ ఉంచలేదు

• మోదీ ప్రభుత్వంలోనే భారతరత్నతో గుర్తింపు

• దేశాన్ని చీల్చేందుకు వైరస్, బొద్దింకల ముఠా సిద్ధంగా ఉంది

• అలాంటి శక్తులను ప్రజలు తిప్పికొట్టాలి

• వరంగల్ పర్యటనలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్

ప్రజానావ, వరంగల్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్ట్‌టైమ్ రాజకీయ నాయకుడు అని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ విమర్శించారు. తెలంగాణ పర్యటనలో భాగంగా సోమవారం వరంగల్‌లో బూత్ అధ్యక్షులు, గిరిజన నాయకులు, విద్యార్థులతో నిర్వహించిన వేర్వేరు సమావేశాల్లో ఆయన కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశాన్ని బలహీనపరచి విభజించేందుకు కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని, అలాంటి వారిని ప్రజలు అప్రమత్తంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో ప్రజాసేవకే అంకితమై పనిచేస్తారని, దేశాన్ని విభజించే కుట్రలకు బీజేపీ కార్యకర్తలే గట్టి సమాధానం చెబుతారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బీజేపీ ఎదగడంలో కార్యకర్తల పాత్ర కీలకమని కొనియాడారు. మాజీ ప్రధాని పి.వి. నరసింహారావుకు కాంగ్రెస్ తగిన గౌరవం ఇవ్వలేదని నబిన్ ఆరోపించారు. నెహ్రూ–గాంధీ కుటుంబానికి చెందిన నాయకులు తప్ప ఇతర కాంగ్రెస్ నేతలకు ఆ పార్టీ నాయకత్వం ప్రాధాన్యం ఇవ్వదని విమర్శించారు. పీవీ మరణించినప్పుడు ఆయన భౌతికకాయాన్ని కనీసం ఏఐసీసీ కార్యాలయంలో ఉంచలేదని, అయితే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ద్వారా ఆయన సేవలను గుర్తించిందని అన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్

తెలంగాణలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ హామీని అమలు చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఢిల్లీ నాయకత్వానికి ఏటీఎంగా తరువాయి 2లో..



బిడ్డా రేవంత్ రెడ్డి.. నిన్ను గద్దె దించేవరకూ వదిలిపెట్టరు

• నిన్ను గద్దె దించేవరకూ వదిలిపెట్టరు

• నిరుద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం బాగుపడలేదు

• మీది ప్రజా ప్రభుత్వం కాదు.. జప్తా ప్రభుత్వం

• 5వేలు కాదు 20వేల కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాల్సిందే

• తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

• నిరుద్యోగులతో కలిసి దిల్‌సుఖ్ నగర్‌లో ధర్నా

ప్రజానావ, హైదరాబాద్ (శ్రీరామ్): దిల్‌సుఖ్ నగర్ చౌరస్తాలో నిరుద్యోగులతో కలిసి తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం నిరుద్యోగులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను మోసం చేస్తోందని వ్యాఖ్యానించారు. 'నిరుద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం తరువాయి 2లో..



రైతు ఆశీర్వాద సభ వాయిదా

• భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం

• రైతు భరోసా పంపిణీ పూర్తయిన తర్వాత త్వరలో కొత్త తేదీ

• ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రజానావ, ఖమ్మం: భారీ వర్షాల కారణంగా ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభను వాయిదా వేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రైతుల సంక్షేమం, ప్రజా కార్య క్రమాలకు ఎలాంటి ఆటంకం లేకుండా చూసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సభా ప్రాంగణం బురదమయంగా మారిందని, రైతులు, ప్రజలు, కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లక్షలాది రైతుల సమక్షంలో సీఎం, కేబినెట్ మంత్రుల ఆధ్వర్యంలో సభను తరువాయి 2లో..

నేడు శిల్పకళా వేదికగా రైతు భరోసా పంపిణీ

రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా పంపిణీ సదస్సు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో మంగళవారం నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. తొలుత మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రైతు ఆశీర్వాద సభ నిర్వహించాలని భావించినప్పటికీ వర్షాల కారణంగా ఆ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు శిల్పకళా వేదికలోనే రైతు భరోసా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అసెంబ్లీ ఎందుకు రద్దు చేయాలి?

• హరీశ్‌రావుకు మెంటల్ బ్యాలెన్స్ తప్పింది • ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు శిక్ష వేస్తూనే ఉన్నారు

• బిజేపీది ఆశకాదు.. అత్యాశ • వారంరోజుల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తాం: మంత్రి పొంగులేటి



ప్రజానావ, హైదరాబాద్ (శ్రీరామ్): బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలపై రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా స్పందించారు. సోమవారం సచివాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, హరీశ్‌రావు మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆయనకు మానసిక సమతుల్యత కోల్పోయినట్లుగా అనుమానం కలుగుతోందని వ్యాఖ్యానించారు. అసెంబ్లీని రద్దు చేయాలన్న వ్యాఖ్యలపై స్పందిస్తూ, తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి ఐదేళ్ల పాలనకు అధికారం ఇచ్చారని, ఇంకా రెండున్నరేళ్ల పాలన మిగిలి ఉందని తెలిపారు. "ఇంకా గడువు ఉన్నప్పుడు అసెంబ్లీని ఎందుకు రద్దు చేస్తామని ప్రశ్నించారు. గత రెండున్నరేళ్లలో జరి గిన ప్రతి ఎన్నికలో ప్రజల తీర్పు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగానే వచ్చిందని అన్నారు. బీఆర్ఎస్ నేతల విమర్శలను ఆయన చిల్లర వ్యాఖ్యలుగా అభివర్ణించారు. ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను జీర్ణించుకోలేకే వారు ఆవేశంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. అవసరమైతే తగిన సమయంలో గట్టిగా సమాధానం ఇస్తానని, ప్రజల తీర్పే అసలైన శిక్ష అని వ్యాఖ్యానించారు. ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలు శిక్షిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. బీజేపీపై కూడా విమర్శలు చేస్తూ, ఆ పార్టీ అధికారంలోకి వస్తామనే ఆశ కంటే అత్యాశతో వ్యవహరిస్తోందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో డిపాజిట్ తరువాయి 2లో..



మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం..

2

• రాష్ట్రాన్ని గ్లోబల్ ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

• పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణపై దృష్టి

• ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

ఎన్నికలకు ఇప్పటినుంచే సిద్ధమవ్వండి

• మూడు కార్పొరేషన్, అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిపెట్టాలి

• డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి

• కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

• ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై కాంగ్రెస్, ఎంఐఎంపై విమర్శలు



ప్రజానావ, హైదరాబాద్: రానున్న ట్రై-కార్పొరేషన్ ఎన్నికలతో పాటు తదుపరి అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పనిచేయాలని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వమే మార్గమని ఆయన పేర్కొన్నారు. మూడు కార్పొరేషన్ ఎన్నికల్లో మూడు స్థానాలనూ బీజేపీ గెలుచుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లో ఎంఐఎం ప్రభావం అధికంగా ఉందని ఆరోపించిన కిషన్‌రెడ్డి, నగర పరిపాలనపై ఆ పార్టీ ప్రభావం ఉండటం ఆందోళనకరమని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలు గతంలో బీఆర్ఎస్‌కు పదేళ్లు అవకాశం ఇచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి గణనీయమైన మద్దతు ఇచ్చారని, అదే విశ్వాసంతో రాష్ట్రంలోనూ రాజకీయ మార్పు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్, ఎంఐఎం చేస్తున్న విమర్శలను ఆయన తప్పుబట్టారు. ఈ ప్రక్రియపై ఎంఐఎం అనవసర ఆందోళన వ్యక్తం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై ముఖ్యమం తి రేవంత్‌రెడ్డికి విశ్వాసం లేకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్‌ను నిర్వహించేది తెలంగాణ తరువాయి 2లో..

కేంద్ర నిధుల విధానంపై అభ్యంతరం

- 60:40 నిధుల వాటాతో రాష్ట్రాలపై భారం పెరుగుతుంది
- ఎంజీఎన్ఆర్ఈజీఎస్, పీఎం ఆవాస్ నిధులు వెంటనే విడుదల చేయాలి
- కేంద్రానికి మంత్రి సీతక్క విజ్ఞప్తి



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాల కొత్త నిధుల విధానంపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న మంత్రి సీతక్క, 60:40 నిధుల భాగస్వామ్య విధానం రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం మోపుతుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తెలిపారు. ఈ అంశంపై జూలై 2న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కార్మికుల వేతనాలను గతంలాగే కేంద్రం 100 శాతం భరించాలని, మెటీరియల్ కాంపోనెంట్‌లో కేంద్రం 75 శాతం వాటాను కొనసాగించాలని కోరారు. రాష్ట్రం సొంతంగా కొత్త పథకం అమలు చేస్తే మొత్తం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద అటవీ అనుమతుల జాప్యంతో ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్లమల ప్రాంతాల్లో రహదారి, గృహ నిర్మాణ పనులు నిలిచిపోయాయని తెలిపారు. పీఎం ఆవాస్ యోజన గృహాల కేటాయింపులు, ఇతర పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు. గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ మంచి ఫలితాలు సాధిస్తోందని, జల్ సంచార్ విభాగంలో 13 జాతీయ అవార్డులు దక్కాయని, 100 రోజుల ఉపాధి కల్పన అమలులో రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉందని సీతక్క పేర్కొన్నారు.

మారనున్న హైదరాబాద్ రూపురేఖలు

- చారిత్రాత్మక కార్యక్రమంగా నిలవనున్న మూసీ ప్రాజెక్ట్
- పర్యావరణం, పునరావాసానికి అధిక ప్రాధాన్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కీలక అంశాలపై అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష



ప్రజానావ, హైదరాబాద్ (శ్రీరామ్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్ట్ హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చే చారిత్రాత్మక కార్యక్రమంగా నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి భూ సేకరణ, పునరావాసం సహా కీలక అంశాలపై చర్చించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా మూసి నదిని పునరుజ్జీవింపజేసి నగరానికి కొత్త జీవం పోసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో వరదలు, కాలుష్యం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్ట్‌ను రూపుదిద్దుతున్నట్లు తెలిపారు. వరద నియంత్రణ, నీటి శుద్ధి, పచ్చదనం పెంపు, రోడ్లు, పార్కులు, వాక్‌వేలు, వినోద కేంద్రాల అభివృద్ధి ద్వారా ప్రాంతాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదని, ఎవరికీ అన్యాయం జరగకుండా మానవీయ కోణంలోనే ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, భూములు కోల్పోయేవారికి చట్టబద్ధమైన పరిహారం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా హైదరాబాద్‌ను పర్యావరణహిత, ఆధునిక నగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి తెలిపారు.

మోడీ నేతృత్వంలో విశ్వగురుగా భారత్

బీజేపీ బూత్ అధ్యక్షుల భేటీలో నితిన్ నబీన్

ప్రజానావ, హనుమకొండ : ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ విశ్వగురుగా ఎదుగుతోందని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. పన్నెండేళ్ల మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారని చెప్పారు. హనుమకొండలో బీజేపీ బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కల సాకారం కావడంలో బీజేపీ సహకారం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సుష్మాస్వరాజ్ ఎంతో కృషి చేశారని చెప్పారు. 'ప్రభుత్వ పథకాల్లో అవినీతి జరగకుండా ప్రధాని మోదీ చర్యలు తీసుకున్నారు. జన్‌ధన్ ఖాతాలు ఇచ్చి ప్రభుత్వ సొమ్మును నేరుగా పేదల ఖాతాల్లో జమ చేస్తున్నారు. దేశంలోని 80 కోట్ల పేద కుటుంబాలకు ఆయుష్మాన్ భారత్ వర్తింపజేశారు. దేశ ప్రజలందరికీ ఉచితంగా కొవిడ్ టీకా ఇచ్చిన ఘటన మోదీకి దక్కింది. సెవూ కండక్టర్ పరిశ్రమలకు ంద్ర ప్రభుత్వం ప్రాధాన్య మిస్తోంది. ఏఐ టెక్నాలజీలో భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని కృషి చేస్తున్నారు. వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించాలి. వరంగల్ ఖిల్లాపై కాషాయజెండా ఎగరాలి. విభజన రాజకీయాలు చేస్తున్నవారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. వరంగల్ బిడ్డ పీవీ నర్సింహారావుకు దిల్లీలో అవమానం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు సరైన గౌరవం డా ఇవ్వలేదు. పీవీ స్మారక నిర్మాణానికి సోనియా గాంధీ అంగీకరించలేదు' అని నితిన్ నబీన్ విమర్శించారు.

రాష్ట్రంలో 1.73 కోట్ల ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ

- నాలుగు రోజుల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో కీలక పురోగతి
- గడువులోగా 100 శాతం పంపిణీ పూర్తి చేయాలని అధికారులకు సీఈఓ ఆదేశం

ప్రజానావ, హైదరాబాద్: తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్–2026) ప్రక్రియ ప్రారంభమైన నాలుగు రోజుల్లోనే 1.73 కోట్ల ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు), ఎన్నికల సిబ్బంది పనితీరును ఆయన అభినందించారు. ఎస్ఐఆర్ పురోగతిపై సోమవారం జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. నిర్ణయించిన గడువులోగా 100 శాతం ఫారాల పంపిణీ పూర్తి చేయాలని, బీఎల్‌వోలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిబంధనల ఉల్లంఘన జరిగితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు, బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్‌ఏలు) కూడా ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ బాధ్యతలు నిర్వర్తించాలని సీఈఓ సూచించారు. ఓటర్ల ఫారాలను సక్రమంగా నింపేలా బీఎల్‌వోలు మార్గనిర్దేశం చేయాలని, ప్రతి ఓటరిని చేరుకునేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఫారాల డిజిటలైజేషన్‌పై మరో విడత శిక్షణ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశించారు. జూన్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 36 వేల మంది బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారు. ఈ ప్రక్రియ జూలై 24 వరకు కొనసా గనుండగా, ముసాయిదా ఓటరు జాబితాను జూలై 31న విడుదల చేయనున్నారు. అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురిస్తారు. ప్రస్తుతం తెలంగాణలో 3.38 కోట్లకుపైగా ఓటర్లు ఉండగా, వారిలో 2.38 కోట్ల మంది వివరాలను ఇప్పటికే మ్యాపింగ్ చేశారు. సుమారు 90 లక్షల మంది ఓటర్ల వివరాల్లో అసంగతులు గుర్తించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మొత్తం ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తామని సీఈఓ స్పష్టం చేశారు.

మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

- రాష్ట్రాన్ని గ్లోబల్ ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణపై దృష్టి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



ప్రజానావ, హైదరాబాద్ (శ్రీరామ్): తెలంగాణను గ్లోబల్ ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని ప్రణాళిక రూపొందించినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఒక జాతీయ ఆంగ్ల పత్రిక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, రాష్ట్రం ప్రస్తుతం దేశ జీడీపీలో సుమారు 5 శాతం వాటా కలిగి ఉందని, దీన్ని 2047 నాటికి 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇందుకు పాలనలో సాంకేతికత వినియోగం, పరిశ్రమల అభివృద్ధి కీలకమని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు విధాన స్థిరత్వం, సులభతర అనుమతుల ప్రక్రియ ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయని తెలిపారు. సింగిల్ విండో విధానంలో 21 రోజుల్లో అనుమతులు ఇస్తున్నామని చెప్పారు.

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో నగరంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో ఏఐ సిటీ, గ్రీన్ ఫార్మా యూనిట్లు, నివాస ప్రాంతాలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తామని, మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక స్థలాలు కేటాయిస్తామని మంత్రి చెప్పారు. ప్రభుత్వం నియంత్రణాధికారిగా కాకుండా సహాయక భాగస్వామిగా వ్యవహరిస్తుందని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టొద్దు

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజావాణికి 172 దరఖాస్తుల దాఖలు



ప్రజానావ, సిరిసిల్ల : ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 172 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరిం చాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్ స్థాయి ప్రజావాణిలో సిరిసిల్ల, వేములవాడలో ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించా రు. సిరిసిల్ల ప్రజావాణికి మొత్తం 12 దరఖాస్తులు రాగా, అధికారులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ప్రజావాణికి మొత్తం 09 దరఖాస్తులు రాగా, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి.. సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జెడ్పీ సీఈఓ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

జులై 2న ఉద్యమకారుల భూ పోరాటాన్ని విజయవంతం చేయాలి

- పోస్టర్ల ఆవిష్కరణలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పద్మ
- పాల్గొననున్న టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

ప్రజానావ, సిరిసిల్ల : జులై 2 న జరిగే తెలంగాణ ఉద్యమకారుల భూ పోరాట కార్యక్రమంలో ఉద్యమకారులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రక్షణ సేన రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ మాజీద్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ భోగే పద్మ పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో సోమవారం జూలై 2న జరిగే ఉద్యమ కారుల భూ పోరాటానికి సంబంధించిన పోస్టర్లను సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ జూలై 2న హైదరాబాద్లోని ఉప్పల్ భగయాత్ జరిగే ఉద్యమకారుల భూ పోరాటం జరుగుతున్న సందర్భంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కలవకుండా కవిత ఆధ్వర్యంలో ఈ భూపోరాటం ఉన్నందున తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు కదిరే భాస్కర్ గౌడ్, జావీద్, రేణుక, లాస్య, భూపతి, లాల్ మహమ్మద్, సాలెంద్రీ నవీన్, కోడి ముంజ బాబు, బైరి రాజేష్, బండి శ్రీహరి, మోహన్ రెడ్డి, అనూష, లహరి, అజీజ్, తోట కనకయ్య, చామనపల్లి చంద్రశేఖర్, అవదుర్తి శ్రవణ్, సయ్యద్ రజక్, దేవా, అనసూర్య, అంతగిరి సంపత్, దుస్స రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఎన్. శ్వేత నియామకం

- కమిషనరేట్‌కు తొలి మహిళా సీపీగా బాధ్యతలు



ప్రజానావ, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఎన్. శ్వేత నియమితులయ్యారు. 2012 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు తొలి మహిళా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనుండటం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు వరంగల్ సీపీగా విధులు నిర్వహించిన సన్‌ప్రీత్ సింగ్‌ను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఎన్. శ్వేతను నూతన కమిషనర్‌గా నియమించారు. గతంలో ఎన్. శ్వేత సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌కు తొలి మహిళా కమిషనర్‌గా పనిచేశారు. తాజాగా ఆమె హైదరాబాద్ నార్త్ జోన్ జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ వరంగల్‌కు బదిలీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్వేత బ్యాచిలర్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసి 2012లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. తన సేవా కాలంలో కామారెడ్డి ఎస్పీ, సిద్దిపేట సీపీ, హైదరాబాద్ డీసీపీ, డీడీ విభాగం, జాయింట్ సీపీ (నార్త్ జోన్) వంటి కీలక బాధ్యతలను నిర్వహించారు.

రెండు జిల్లాల్లో కీలక బాధ్యతల్లో మహిళలే..

ప్రస్తుతం వరంగల్ జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ సత్యశారద, హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా చాహత్ బాజ్‌పాయ్ విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఎన్. శ్వేత నియామకం కావడంతో రెండు జిల్లాల్లోనూ అత్యున్నత పరిపాలనా పదవుల్లో మహిళలే ఉండటం విశేషంగా మారింది.

ఇస్లామిక్ పండితుడు సల్మాన్ నద్వీ కన్నుమూత

లక్నో : యోధ్య రామ జన్మభూమి – బాబ్రీ మసీద్ వివాదానికి చర్చల మార్గాన్ని బహిరంగంగా సమర్థించిన ప్రముఖ ఇస్లామిక్ పండితుడు మౌలానా సల్మాన్ నద్వీ(72) లఖ్‌నవూ లో కన్నుమూశారు. మత సామరస్యం, పరస్పర సంభాషణకు ప్రాధాన్యం ఇచ్చిన ముస్లిం మతపెద్దగా ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన.. అనారోగ్య సమస్యలతో సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. 2018 లో అయోధ్య వివాదానికి చర్చల ద్వారా పరిష్కారం కనుగొనే ప్రయత్నాల్లో భాగంగా ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్‌తో నద్వీ పలుమార్లు సమావేశమయ్యారు. వివాదాస్పద స్థలంలో రామమందిర నిర్మాణానికి అవకాశం కల్పిస్తూ, మసీదును ప్రత్యామ్నాయ స్థలంలో నిర్మించవచ్చని ఆయన ప్రతిపాదించారు. ఈ అభిప్రాయాలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీయడంతో.. కొందరు ప్రశంసించగా, మరికొందరు విమర్శించారు. అయితే.. నద్వీ అభిప్రాయాలను ఆల్‌ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధికారిక వైఖరిగా పరిగణించలేమని స్పష్టం చేసింది. దీంతో నద్వీ ఆ సంస్థ నుంచి వైదొలిగారు. చివరకు.. అయోధ్య వివాదం 2019 నవంబరులో సుప్రీంకోర్టు చారిత్రక తీర్పుతో ముగిసింది. దీని ప్రకారం రామమందిర నిర్మాణానికి మార్గం సుగమం కావడం సహా మసీదు నిర్మాణం కోసం ప్రత్యామ్నాయంగా ఐదెకరాల భూమిని టాయించాలని న్యాయస్థానం ఆదేశించింది. ప్రముఖ నద్వీ పండితుల కుటుంబానికి చెందిన మౌలానా సల్మాన్ నద్వీ.. దేశంలో అత్యంత గౌరవనీయమైన ఇస్లామిక్ సెమినరీలలో ఒకటైన లఖ్‌నవూలోని దారుల్ ఉలూమ్ నద్వతుల్ ఉలమాతో అనుబంధం కలిగి ఉండేవారు. దశాబ్దాలుగా ఆయన ఇస్లామిక్ ధర్మ శాస్త్రవేత్తగా, రచయితగా, వక్తగా విశేష గుర్తింపు పొందారు. ఇస్లామిక్ న్యాయశాస్త్రం, అంతర్ మత సంభాషణ, అంశాలపై ఆదరణ పొందాయి.

ఆధ్యాత్మిక చింతనతో మనోవికాసం

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



ప్రజానావ, పెద్దపల్లి : ఆధ్యాత్మిక చింతనతో మనోవికాసం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కలుగుతుందన్నారు. శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ రంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా, గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శ్రీ రంగనాథ స్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, బిఆర్ఎస్ నాయకులు సలేంద్ర రాములు యాదవ్, కొమరేష్, అంజయ్య, సతీష్, సడి, లింగయ్య, శంకరయ్య, చంటి హరీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎందుకు రద్దు చేయాలి?

(మొదటిపేజీ తరువాయి)

కూడా రాని పార్టీ రాష్ట్రంలో అధికారంపై కలలు కంటోందని ఎద్దేవా చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకే తానులో ముక్కలని వ్యాఖ్యానించారు. రైతు భరోసా పథకం నిధుల విడుదలపై మాట్లాడుతూ, వారం రోజుల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

బిడ్డా రేవంత్‌రెడ్డి.. నిన్ను గద్దె దించేవరకూ వదిలిపెట్టరు

(మొదటిపేజీ తరువాయి)

కూడా బాగుపడదు" అని హెచ్చరించారు. కానిస్టేబుల్ ఉద్యోగాల విషయంలో ముందుగా 19 వేలకు పైగా ఖాళీలు ఉన్నాయని అసెంబ్లీలో, అలాగే డీజీపీ స్థాయిలో కూడా చెప్పారని, అయితే ఇప్పుడు కేవ లం 5 వేల ఉద్యోగాలకే పరిమితం చేయడం అన్యాయమని ఆమె విమర్శించారు. 20 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉప ముఖ్యమంత్రి కూడా ఉద్యోగాల సంఖ్యపై అసెంబ్లీలో స్పష్టంగా చెప్పారని, కానీ ఇప్పుడు ప్రభుత్వం మాట మార్చిందని ఆరోపించారు. ఏజ్ రిలాక్సేషన్ విషయంలోనూ ముందుగా జీవో ఇచ్చి, తర్వాత దాన్ని మార్చడం ద్వారా నిరుద్యోగులను గందరగోళంలోకి నెట్టిందని పేర్కొన్నారు. కానిస్టేబు ల్ ఉద్యోగాలకు 36 ఏళ్లు, ఎస్సై ఉద్యోగాలకు 38 ఏళ్ల వరకు వయో పరిమితి సడలింపు కొనసాగించాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 11 వేల ఉద్యోగాలకే పరిమితమైందని విమర్శిం చారు. ఇది నిరుద్యోగుల పట్ల అన్యాయం అని అన్నారు.మూసీ ప్రాజెక్ట్ విషయంలో కూడా ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తోం దని, పేదల ఇళ్లను తొలగిస్తూ వేల కోట్ల వ్యయంతో ప్రాజెక్ట్ చేపట్టడం అవసరమా అని ప్రశ్నించారు."ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. జప్తా ప్రభుత్వం" అని తీవ్ర వ్యాఖ్యలు చేసిన కవిత, ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. జూలై 2న నిరుద్యోగులు సచివాల యం ముట్టడికి సిద్ధమవుతున్న నేపథ్యంలో, అపస రమైతే ఉద్యమకారులు కూడా వారికి మద్దతుగా కలుస్తారని తెలిపారు. నిరుద్యోగులకు అన్ని వర్గాల మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

కొడంగల్‌లో డూప్లికేట్ ఓట్లు

- బోధన్‌లో ఏడాదిన్నరలో 7వేల ఓట్లు తీసేస్తే.. కొడంగల్‌లో 800 ఓట్లు మాత్రమే తొలగించారు
- ఎస్ఐఆర్ మీద చాలా అనుమానాలు ఉన్నాయి
- అన్నింటిపై ఈసీ క్లారిటీ ఇవ్వాలి
- అసలు ఇంటర్ స్టేట్ డూప్లికేషన్ ఓట్లను ఏరివేసే మెకనిజం ఈసీ వద్దా ఉందా?
- వన్ నేషన్.. వన్ ఎలక్షన్.. వన్ ఓటు అనే విధానం ఉండాలి
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

ప్రజానావ, హైదరాబాద్: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తీవ్ర అనుమానాలు ఉన్నాయని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారా హిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గంలో పెద్దఎత్తున డూప్లికేట్, ఇంటర్ స్టేట్ ఓట్లు ఉన్నాయని సాక్ష్యాలతో సహా గుర్తించినట్లు తెలిపారు. కర్ణాటకలోని సెడం నియోజకవర్గానికి చెందిన సుమారు 11 వేల ఓట్లు కొడంగల్‌లో నమోదు కావడం, అలాగే 22 వేలకుపైగా డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు గుర్తించామని ఆమె పేర్కొన్నారు. అయితే ఇంత పెద్ద సంఖ్యలో అక్రమ ఓట్లు ఉన్నప్పటికీ కేవలం 800 ఓట్లే తొలగించడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు.తన స్వయాన నియోజకవర్గమైన బోధన్‌లో ఏడాదిన్నర కాలంలో 7 వేల ఓట్లు తొలగించిన విషయాన్ని ప్రస్తావించిన కవిత, కొడంగల్‌లో మాత్రం తక్కువగా తొలగించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇదే క్రమంలో 2018 నుంచి 2023 వరకు కొడంగల్‌లో పెద్ద సంఖ్యలో కొత్త ఓట్లు నమోదు కావడం కూడా పరిశీలనకు గురవుతోందని చెప్పారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇంటర్ స్టేట్ డూప్లికేషన్ ఓట్లను ఏరివేయడానికి ఈసీ వద్ద సరైన మెకానిజం ఉందా అనే సందేహం కలుగుతోందని ఆమె ప్రశ్నించారు. ఇతర దేశాల ఓటర్లపై చర్యలు తీసుకోవడం సరైనదే అయినా, ఇతర రాష్ట్రాల్లో ఒకే వ్యక్తికి ఓటు హక్కు కొనసాగుతుందా అనే అంశంపై స్పష్టత అవసరమని అన్నారు.ఈ విషయంలో ఈసీ తక్షణమే అన్ని అనుమానాలను నివృత్తి చేయాలని, వన్ నేషన్–చన్ ఎలక్షన్ తరహాలో వన్ ఓటు విధానం అవసరమని కవిత డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత పారదర్శకంగా, శాశ్వత పరిష్కారంగా మార్చాలని సూచించారు.

రాహుల్ పార్ట్ టైం లీడర్

(మొదటిపేజీ తరువాయి)

మార్చిందని విమర్శించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. వికసిత్ భారత్–వికసిత్ తెలంగాణ లక్ష్యాల సాధనకు రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విద్యార్థులతో జరిగిన సమావేశంలో యువత దేశ రాజ్యాంగం, సంస్కృతిని గౌరవిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గిరిజన నాయకులతో సమావేశంలో ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం నిర్మూలనకు బీజేపీ ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ పాలనలో నక్సల్స్‌కు పరోక్ష మద్దతు లభించిందని ఆరోపించారు.

ఎన్ఎస్‌యూఐ నిరసన

నితిన్ నబీన్ వరంగల్ పర్యటన సందర్భంగా

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి
- ప్రజావాణి లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన డిఆర్ఓ

ప్రజానావ, పెద్దపల్లి : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిం చారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన షమీమ్ సుల్తాన తనకు ఇంటి స్థలం కరీంనగర్ లో ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు కరీంనగర్లో మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హోసింగ్‌కు రాస్తూ పరిశీలించాలని డిఆర్ఓ తెలిపారు. రామ గుండం జై భీమ్ నగర్ కు చెందిన గూపాల స్వామి తాను పక్షవాతంతో బాధపడుతున్నానని తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని ఎంబీఏ చదువు పూర్తి చేశానని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ధర్మారం మండలం మేడారం గ్రామానికి చెందిన సాన కొమురయ్య అంగన్వాడి టీచర్ గా పని చేస్తున్న కుటుంబం నుంచి అక్రమంగా దివ్యాంగుల పెన్షన్, వితంతు పెన్షన్ పొందుతున్న వారిపై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ డి.విభాగ పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





అర్హులందరికీ ఓటు నమోదు ఫారాలు అందించాలి

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజానావ, కామారెడ్డి: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి అర్హ ఓటరుకు నమోదు ఫారాలు పంపిణీ చేసి, పూరించిన ఫారాలను తిరిగి సేకరించాలని సూచించారు. ఫారాల పంపిణీని జూలై 1లోపు పూర్తి చేసి ప్రతిరోజూ పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా శిక్షార్హమని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పేర్లు, ఇంటిపేర్లు, వివాహానంతరం మహిళల ఇంటిపేరు మార్పులు వంటి వివరాల నమోదులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతర సమన్వయం కొనసాగించాలని, బూత్ స్థాయి అధికారుల జాబితాలు, పోలింగ్ కేంద్రాల వివరాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. బూత్ స్థాయి ప్రతినిధులతో తరచూ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో, ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. బూత్ స్థాయి అధికారులు మొబైల్ అనువర్తనాన్ని తప్పనిసరిగా వినియోగించాలని, స్వచ్ఛంద సేవకులు, విద్యార్థి దళాలు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. గిరిజన, సరిహద్దు ప్రాంతాల్లో స్థానిక భాష తెలిసిన సహాయకులను నియమించాలని సూచించారు. నమోదు ఫారాల సేకరణ పూర్తయిన అనంతరం ప్రతి ఇంటికి ప్రక్రియ పూర్తయినట్లు గుర్తింపు స్టిక్కర్లు అతికించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో పర్యవేక్షకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఎన్నికల నమోదు అధికారి, సహాయ ఎన్నికల నమోదు అధికారి క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ పనులను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి నమోదు ఫారంపై సంబంధిత ఓటరు సంతకం తప్పనిసరిగా ఉండేలా బూత్ స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల నిర్వహణ సమయంలో ప్రతి బూత్ స్థాయి అధికారి గుర్తింపు కార్డు ధరించాలని, కొత్తగా నియమితులైన అధికారులకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలని సూచించారు. జిల్లాలో నమోదు ఫారాలు, బూత్ స్థాయి అధికారుల కిట్లు, ప్రచార సామగ్రి పంపిణీ పూర్తయిందని, ప్రస్తుతం ఇంటింటి సర్వే కొనసాగుతోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు జిల్లాలో ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి. గిరి, ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్

ప్రజానావ, పెద్దపల్లి : ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ పర్యవేక్షించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వేములవాడ దేవాలయానికి దత్తత దేవాలయంగా ఉన్నటువంటి శ్రీ స్వయంభు నాగలింగేశ్వర స్వామి సన్నిధానంలో హైదరాబాదుకు చెందిన కాంట్రాక్టర్ పర్యవేక్షణలో నిర్మిస్తున్నటువంటి కాలభైరవ స్వామి, చండీశ్వరాలయముతో పాటు స్టోర్ రూమ్ వంటశాల నిర్మాణాలను పర్యవేక్షించి పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమ కుమార్, గుమ్మడి విజయ్, పడాల తిరుపతి, ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర్ శర్మలతో పాటు కోలేటి శ్రీనివాస్, బల్లు చంద్ర ప్రకాష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో పెద్దపల్లి నియోజకవర్గం

- రూ. 2.40 కోట్లతో పెద్దబొంకూరు హైలెవల్ వంతెన
- రూ. 12 కోట్లతో నిట్టూరు నుంచి కాచాపూర్ వరకు నూతన బీటీ రోడ్డు
- రూ. 40 లక్షలతో పెద్దకలవల శివాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు
- అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు



ప్రజానావ, పెద్దపల్లి : మండలంలోని పెద్దబొంకూరు గ్రామంలో రూ.2.40 కోట్లతో నూతనంగా నిర్మించిన హై లెవెల్ వంతెన మరియు రూ.12 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపట్టిన నిట్టూరు నుండి కాచాపూర్ వరకు నూతన బీటీ రోడ్డు ను స్థానిక నాయకులతో కలిసి గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. మండలంలోని పెద్దకల్వల గ్రామంలో సిజిఎఫ్ నిధులతో శివాలయంలో రూ.40 లక్షలతో నూతన రాజగోపురం, అర్చకుల వసతి గృహ నిర్మాణానికి ప్రభుత్వ విప్ విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గం గతంలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు నుండి ఓదెల మండలం కొలనూరు మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికుల సౌకర్యార్థం అలాగే పెద్దబొంకూరు గ్రామ ప్రజల రవాణా ఇబ్బందులను గుర్తించి రూ. 2.40 కోట్లతో నూతన హై లెవెల్ వంతెన నిర్మించడం జరిగిందని వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందిగా మారకుండా ఉండేందుకు వంతెన నిర్మించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి మండలం నిట్టూరు నుండి జూలపల్లి మండలం కాచాపూర్ వరకు మండలాలను అనుసంధానం చేస్తూ రూ. 12 కోట్లతో నిర్మించిన నూతన బిటి రోడ్డును సోమవారం ప్రారంభించుకోవడం జరిగిందని, గ్రామాల నుండి మండల కేంద్రాలకు, మండలాల నుండి పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వెళ్ళే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచే విధంగా నూతనంగా రోడ్లను నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గుర్తు చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని విధంగా నూతన బస్ డిపో, బైపాస్ రోడ్డు, ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన పోలీస్ స్టేషన్లు, పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపాలిటీల అభివృద్ధి, అమృత్ పథకం, హై లెవెల్ వంతెనలు, డబల్ లైన్ల రోడ్లు, సెంట్రల్ లైటింగ్లు, అనేక రకమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని గుర్తు చేశారు. గత పాలకులు పెద్దపల్లి నియోజకవర్గాన్ని కూని చేసినప్పటికీ దళాశవరీగా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అభివృద్ధి చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ, రైతు భరోసా, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళకు వడ్డీలేని రుణాలు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మరియు అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో నిట్టూరు నుండి వెంకటరావుపల్లి మధ్యలో వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ డిడక్షన్‌కు చెక్

- ఉద్యోగుల వాటాకు సమానంగా ప్రభుత్వం నిధులు
- ఈహెచ్ఎస్‌కు 1.5% విరాళం
- మే జీతాలు, పెన్షన్ల నుంచే కోత
- జీవో 79ను విడుదల చేసిన ప్రభుత్వం

ప్రజానావ, హైదరాబాద్ (దీక్షిత్): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) కోసం ప్రతి నెల మూల వేతనం లేదా మూల పింఛనులో నుంచి 1.5 శాతం విరాళం మినహాయించేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో–79 జారీ చేసింది. ఈ కోత మే–2026 జీతాలు, పెన్షన్ల నుంచే అమల్లోకి రానుంది. భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైనా, ఒకరు ఉద్యోగి మరొకరు పెన్షనర్ అయినా, లేదా ఒకే వ్యక్తికి సర్వీస్ పెన్షన్‌తో పాటు ఫ్యామిలీ పెన్షన్ వచ్చినా ఒక్కసారి మాత్రమే కోత విధిస్తారు. పొరపాటున అదనంగా మినహాయించిన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉద్యోగుల ఆరోగ్య పథకం నిర్వహణ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన న్యూ ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఉద్యోగులు, పెన్షనర్లు చెల్లించే 1.5 శాతం విరాళానికి సమానంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్‌ను జమ చేసి, ఆ నిధులను వైద్య సేవలకే వినియోగించనుంది.



ప్రజా సమస్యలపై విస్తృత ఉద్యమాలు చేపట్టాలి

- ఎంసీపీఐ(యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్
- నూతన రాష్ట్ర కార్యదర్శిగా గాదగోని రవి ఎన్నిక

ప్రజానావ, వరంగల్ : వామపక్ష కమ్యూనిస్టు, సామాజిక శక్తుల ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎంసీపీఐ(యు) జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. సోమవారం వరంగల్‌లోని అల్ఫాహారం కన్వెన్షన్ హాల్లో జరిగిన ఎంసీపీఐ(యు) ఏకీకరణ రాష్ట్ర నిర్మాణ సదస్సులో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య అధ్యక్షవర్గంగా నిర్వహించిన ఈ సదస్సులో ప్రారంభ సూచకంగా పార్టీ పతాకాన్ని మద్దికాయల అశోక్ ఓంకార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. దేశంలో పేదరికం, ఆకలి, ఆత్మహత్యలు, ధరల పెరుగుదల వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ వంటి ప్రధాన రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టు, సామాజిక శక్తులు ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం పార్టీ నూతన రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ గాదగోని రవిని ఎన్నుకోగా, రాష్ట్ర కార్యదర్శివర్గంలో 23 మంది, రాష్ట్ర కమిటీలో 70 మందిని ఎంపిక చేశారు. ఈ సమావేశంలో పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి, నల్ల చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, వనం సుధాకర్, కుంభం సుకన్య, వస్కుల మట్టయ్య, సింగతి సాంబయ్య, బాసికర్ల బాబు, మాదం తిరుపతి, కన్నం వెంకన్న, మంద రవి, ఎన్. రెడ్డి హంసారెడ్డి, వి. తుకారాం నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోతు సాగర్‌తో పాటు వివిధ జిల్లాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



భక్తులకు ఇబ్బంది కలగొద్దు

ప్రజానావ, రాజన్న సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంపై గత కొన్ని రోజులుగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలను ఆలయ అధికారులు తీవ్రంగా ఖండించారు. ఆలయంలో భక్తుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ ప్రచారంపై ఆలయ ఈఓ (కార్యనిర్వాహణాధికారి) శ్రీమతి రమాదేవి స్పందించి, ఈరోజు ఆలయాన్ని స్వయంగా సందర్శించారు. క్షేత్రస్థాయి లో భక్తులకు అందుతున్న సౌకర్యాలను, దర్శన విధానాలను పరిశీలించారు. భక్తులతో ముఖాముఖి: టికెట్ కౌంటర్లు, కోడె స్తంభం సమర్పణ స్థలం, కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాలలో భక్తులతో స్వయంగా మాట్లాడారు. దర్శనాలు ఎలా జరుగుతు న్నాయి? ఎవరైనా అదనపు డబ్బులు అడుగు తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. వీడియో రికార్డింగ్: భక్తుల అభిప్రాయాలను, అక్కడి పరిస్థితులను పారదర్శకత కోసం వీడియో రికార్డ్ కూడా చేయించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు లేదా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

కొబ్బరికాయల వేలంపై స్పష్టత

ఆలయంలో కొబ్బరికాయలు కొట్టే స్థలం వద్ద జరుగుతున్న ప్రక్రియపై ఈఓ రమాదేవి గారు పూర్తి స్పష్టతనిచ్చారు. "కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాన్ని ఆలయ నిబంధనల ప్రకారం టెండర్ ద్వారా లైసెన్స్ పొందిన కాంట్రాక్టర్ (టెండర్ దారులు) నిర్వహిస్తున్నారు. అక్కడ ఉన్న ఐరన్ స్టాండ్లు చాలా పదునుగా (షార్ప్ గా) ఉంటాయి. భక్తులు స్వయంగా కొట్టేట ప్పుడు గాయాలు కాకుండా ఉండేందుకే అక్కడ సిబ్బందిని నియమిం చడం జరిగింది. భక్తులు తమ ఇష్టపూర్వకంగా స్వయంగా కొబ్బరికాయ కొట్టుకోవచ్చు, లేదా సిబ్బంది సహాయం తీసుకోవచ్చు. సిబ్బంది కొబ్బరికాయ కొట్టినప్పుడు ఒక ముక్కను భక్తులకు ఇచ్చి, మరో ముక్కను తీసుకోవడం టెండర్ నిబంధనల ప్రకారమే జరుగుతుంది. దీనిపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. తెలంగాణలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన, అత్యంత పవిత్రమైన ఈ దేవాలయంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దని ఈఓ విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుల కొరకు ఆఫీసును సంప్రదించవచ్చు: ఆలయ నిర్వహణపై ఏవైనా అనుమానాలు లేదా ఫిర్యాదులు ఉంటే నేరుగా ఆలయ కార్యాలయానికి (ఆఫీస్) వచ్చి అధికారులను అడిగి తెలుసుకోవచ్చని, రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. హిందూ ధర్మాన్ని, ఆలయ కీర్తిని కాపాడదాం: ప్రతి ఒక్క భారతీయుడు హిందూ ధర్మాన్ని రక్షించేలా, మన ఆలయాల కీర్తిప్రతిష్ఠలను మరింత పెంచేలా వ్యవహరించాలి. సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టేట ప్పుడు బాధ్యతాయుతంగా ఉండాలని, ఆలయ ప్రతిష్ఠ ను కాపాడటం మన అందరి బాధ్యతని పేర్కొంటూ ఈఓ శ్రీమతి రమాదేవి భక్తులందరికీ నమస్కారపూర్వక విజ్ఞప్తి చేశారు.

అటవీ శాఖలో బదిలీలు

- పలు జిల్లాలకు కొత్త డీఎఫ్ఓలు
- అరణ్య భవన్‌లో వీఎస్ఎన్వీ ప్రసాద్‌కు కీలక పోస్టింగ్

ప్రజానావ, హైదరాబాద్ (దీక్షిత్): తెలంగాణ ప్రభుత్వం అటవీ శాఖలో పలువురు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారులు వెంటనే కొత్త స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న వి.ఎస్.ఎన్.వి. ప్రసాద్‌ను హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కార్యాలయంలో కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్‌గా నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం డీఎఫ్ఓ జి. కిష్ట గౌడ్‌ను జయశంకర్ భూపాలపల్లికి బదిలీ చేయగా, నిజామాబాద్ డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రవ్ సింగ్‌ను భద్రాద్రి కొత్తగూడెంకు నియమించారు. మహబూబ్‌నగర్ డీఎఫ్ఓ శివ్ ఆశిష్ సింగ్‌ను రంగారెడ్డికి బదిలీ చేయగా, ఎం. నవీన్‌రెడ్డిని మహబూబ్‌నగర్‌కు నియమించారు. ఆదిలాబాద్ డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్‌ను నిజామాబాద్‌కు బదిలీ చేశారు. అదిలాబాద్ ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ చిన్న విశ్వనాథ్ భూసారెడ్డికి ఆదిలాబాద్ జిల్లా అటవీ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



ప్రీ ప్రైమరీ తరగతులను పరిశీలించిన రాష్ట్ర పరిశీలక బృందం

- జాతీయ స్థాయి గుర్తింపు పొందిన పాఠశాల

ప్రజానావ, సిరిసిల్ల : సిరిసిల్లలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సోమవారం ప్రీ –ప్రైమరీ తరగతుల రాష్ట్ర ప్రత్యేక పరిశీలనాధికారి ఉష పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ముచ్చటించి ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ గుర్తింపు పొందినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాసాల హరిప్రసాద్, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ పద్మజా, మండల విద్యాధికారి దూసరఘుపతి, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, కరుణ, రూప తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖలో కీలక బదిలీలు

- వరంగల్ సీపీగా ఎన్. శ్వేత
- సన్‌ప్రీత్ సింగ్‌కు సైబరాబాద్ ట్రాఫిక్ బాధ్యతలు

ప్రజానావ, హైదరాబాద్ (దీక్షిత్): తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పోలీసు శాఖలో పలువురు ఐపీఎస్, ఎస్పీఎస్ అధికారులను బదిలీ చేస్తూ జీఓ ఆర్.టి. నెం.931 జారీ చేసింది. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న సన్‌ప్రీత్ సింగ్‌ను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బదిలీ చేయగా, హైదరాబాద్ నార్త్ జోన్ జాయింట్ కమిషనర్ ఎన్. శ్వేతను వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నియమిం చింది. రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా, హైదరాబాద్ ట్రాఫిక్ జేసీ డి. జోయెల్ డేవిస్, ఇంటెలిజెన్స్ డీఐజీ ఆర్. భాస్కరన్‌లకు అదనపు డీఐజీ బాధ్యతలు అప్పగించింది. స్పెషల్ బ్రాంచ్ జేసీ ఎస్.ఎం. విజయ్‌కుమార్‌కు హైదరాబాద్ నార్త్ జోన్ లా అండ్ ఆర్డర్ అదనపు బాధ్యతలు ఇచ్చింది. అలాగే చి. సింధు శర్మను ఇంటెలిజెన్స్ ఎస్పీగా, వై. సాయి శేఖర్‌ను సికింద్రాబాద్ రైల్వే ఎస్పీగా బదిలీ చేసింది. చెన్నూరి రూపేష్, చి. ప్రవీణ్‌కుమార్‌లను సీఐడీ ఎస్పీలుగా, ఆర్. వెంకటేశ్వర్లును సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీగా నియమించింది. వనపర్తి అదనపు ఎస్పీ రాజేష్ మీనాను వికారాబాద్‌కు బదిలీ చేయగా, బీ. రాములు నాయక్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది.



ఎన్నికల హామీలు వెంటనే నెరవేర్చాలి

ప్రజానావ, సిరిసిల్ల : బీడీ కార్మికులకు ఎన్నికల హామీ మేరకు రూ.4,016 ఆసరా పెన్షన్, రూ.6,000 పీఎఫ్ పెన్షన్ వెంటనే అమలు చేయాలని కోరుతూ బీడీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం సిరిసిల్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు మూషం రమేష్ మాట్లాడుతూ, బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీడీ కార్మికుల సమస్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్లమెంట్‌లో, కేటీఆర్ అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు. హామీలు అమలు కాకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురం పద్మ, ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, జవ్వాజి విమల, అన్నదాత గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు జిందం కమలాకర్, దాసరి రూప, గుంటి అనిల్, బెజిగం సురేష్ సురేష్. ఆడెపు రజిత, పిల్లి జాను, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.
మండలాలు, అర్బన్, పట్టణ కేంద్రాల్లో పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్
స్టాఫ్ రిపోర్టర్, ఆర్సీ ఇన్‌చార్జిలకు కనీస అర్హత డిగ్రీ ఉండాలి
మీ బయోడేటాను ఇప్పుడే ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి
9948433277, 9014966169



మళ్లీ మొదటికొచ్చిన పశ్చిమాసియా!

దాడులు ఆపకుంటే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోమారు హెచ్చరించగా... తమ జోలికి వస్తే అమెరికాకు నరకం చూపిస్తామంటూ ఇరాన్ డా అంతేదీటుగా స్పందించింది. దీనితో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. హోర్ముజ్ జలసంధిలో తమ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రయాణిస్తోందం టూ ఎవర్ లప్లీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ డ్రోన్ దాడి చేయడంతో ఉద్రిక్తత మొదలైంది. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోం దంటూ.. శనివారం హోర్ముజ్ జలసంధికి సవూపంలో ఇరాన్‌లోని లక్ష్యాలపై అమెరికా యుద్ధ విమానాలతో దాడులు చేసింది.

ట్రంప్ ప్రపంచానికి పట్టిన పీడలాగా తయారయ్యాడు. అటు దేశ ప్రజలకు, ఇటు ప్రపంచ ప్రజలకు ఎప్పుడీ పీడ విరగడ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. శాంతి చర్చల అనంతరం ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడంతో పశ్చిమాసియాను మళ్లీ యుద్ధమే ఘాలు కమ్ముకుంటున్నాయి. ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు, చర్యలకు పొంతన లేకుండ ఆపోయింది. దీంతో మళ్లీ యుద్ధం వస్తుందా అన్న భయంలో అనేక దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇకపోతే ఇటలీవల చేసుకున్న ఒప్పందాన్ని కూడా ట్రంప్ ఖాతరు చేయలేదు. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందానికి పురిట్లోనే గండిపడింది. శనివారం మొదలైన పరస్పర దాడులు ఆదివారం మరింత ఉధృతం కావడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చిందా అన్న ఆందోళన కలుగుతోంది. దాడులు ఆపకుంటే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోమారు హెచ్చరించగా... తమ జోలికి వస్తే అమెరికాకు నరకం చూపిస్తామంటూ ఇరాన్ డా అంతేదీటుగా స్పందించింది. దీనితో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. హోర్ముజ్ జలసంధిలో తమ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రయాణిస్తోందం టూ ఎవర్ లప్లీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ డ్రోన్ దాడి చేయడంతో ఉద్రిక్తత మొదలైంది. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోం దంటూ.. శనివారం హోర్ముజ్ జలసంధికి సవూపంలో ఇరాన్‌లోని లక్ష్యాలపై అమెరికా యుద్ధ విమానాలతో దాడులు చేసింది. దీనితో గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపైకి ఇరాన్ డ్రోన్లు క్షిపణులను ప్రయోగించింది. అమెరికా దాడులపై ఇరాన్ దీటుగా స్పందించింది. కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కువైట్‌లోని అలీ అల్ సలేం వైమానిక స్థావరం, బహ్రెయిన్ పోర్ట్ సల్మాన్ వద్ద ఉన్న అమెరికా ఐదో నావికాదళ స్థావరం సహా ఎనిమిది కీలక సైనిక ంద్రాలను ధ్వంసం చేశామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) పేర్కొంది. అమెరికా చేసే ఎలాంటి దాడులకైనా మా స్పందన అత్యంత విధ్వంసకరంగా ఉంటుందని హెచ్చరించింది. కాగా, తమ దేశంవైపు వస్తున్న క్షిపణులు, డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలతో విజయవంతంగా అడ్డుకుంటున్నామని కువైట్ ప్రకటించింది. అయితే హోర్ముజ్ జలసంధిలో పనామా జెండాతో ప్రయాణిస్తున్న భారీ చమురు ట్యాంకర్ నౌక 'కిక'పై శనివారం రాత్రి దాడి జరిగింది. ఇది ఇరాన్ పనేనంటూ అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం తెల్లవారుజా మున పర్షియన్ గల్ఫ్‌లోని ఇరాన్ దీవి 'ఖ్ష్మ్'పై, హోర్ముజ్ జలసంధి సవూపతీరంలోని సిరిక్, బందర్ ఈ లెంగే నగరాల్లో 10 ప్రాంతాలపై భారీస్థాయిలో దాడులు చేసింది. ఇరాన్ నిఘా, కమ్యూనిషన్ వ్యవస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు, సముద్ర మందుపాత రల నిల్వ ంద్రాలను ధ్వంసం చేసినట్టు ప్రకటించింది. ఈ దాడులకు సంబంధించి 38 సెకన్ల వీడియోను విడుదల చేసింది. పరస్పర దాడులు కొనసాగుతున్నా హోర్ముజ్ జలసంధి వూదుగా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయని.. అమెరికా నౌకాదళం పూర్తి అప్రమత్తత ఉందని పేర్కొంది. అమెరికా, ఇరాన్ చర్చలకు మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్.. తాజా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్ర యత్నాలు మొదలు పెట్టింది. దీనిపై పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఇరుదేశాల ప్రతినిధులను సంప్రదించారు. కాల్పుల విరమణ, అవగాహన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కరారు. ఇక యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కాజా కల్లాస్, బహ్రెయిన్ విదేశాంగ మంత్రి రషీద్ డా ఇషాక్‌దార్‌తో మాట్లాడారు. కాగా కువైట్, బహ్రెయిన్‌లపై ఇరాన్ దాడులను గల్ఫ్ దేశాల టమి 'గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)' ఖండించింది. వెంటనే దాడులు ఆపాలని విజ్ఞప్తి చేసింది. అమెరికా చేసే ప్రతీదాడికీ తమ ప్రతిదాడి ఉంటుందని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. కాల్పుల విరమణను అమెరికాయే ఉల్లంఘిస్తోందని, ఇది ఇలాగే కొనసాగితే శాంతి ఒప్పందం కోసం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలన్నీ నిలిచిపోతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐఆర్‌జీసీ నావికాదళ కమాండర్ ప్రకటన చేశారు. గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఇరాన్ మళ్లీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో మా సైన్యం దాడులు చేయాల్సి వచ్చింది. ఇరాన్ ఎప్పటికీ పాఠం నేర్చుకునేలా కనిపించడం లేదు. మా సహనానికి హద్దు అంటూ ఉంటుంది. అది దాటితే మేం సైన్యంతోనే పని పూర్తి చేయాల్సి వస్తుంది. అదే జరిగితే ఇక ఇరాన్ అనే దేశమే ఉండదని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. విదేశాల నుంచి భారత్‌కు సరుకు రవాణా చేస్తున్న ఏడు కార్గో నౌకలు గత మూడు రోజుల్లో హోర్ము జ్ జలసంధిని దాటాయి. వీటిలో 65 వేల టన్నుల రసాయన ఎరువులు తీసుకొస్తున్న రెండు నౌకలు శనివారం ఈ మార్గం గుండా వచ్చాయి. అంతకుముందు రోజు లక్ష టన్నులకు పైగా ముడి చమురుతో 'దేశ్ సురక్ష' ట్యాంకర్, 18,732 టన్నుల సరుకుతో 'ప్రభు పార్వతి' నౌక ఇదే మార్గం గుండా భారత్‌కు వచ్చాయి. ఇవిగాక మరో రెండు విదేశీ నౌకలు ఇదే మార్గంలో ప్రయాణించాయి. హోర్ముజ్ ద్వారా భారత్‌కు రావాల్సిన మరో 15కు పైగా నౌకలు తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్‌లో వేచి ఉన్నాయి. వీటిలో భారతీయ జెండా గల 10 నౌకలు ఉన్నాయి. వాటిలో నాలుగు ఎరువులను, మరొకటి ఇంధనాన్ని తీసుకురానున్నాయి. ఇప్పుడు ఉద్రిక్తతల కారణంగా పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆందోళన కలుగుతోంది.

విదేశాల నుంచి భారత్‌కు సరుకు రవాణా చేస్తున్న ఏడు కార్గో నౌకలు గత మూడు రోజుల్లో హోర్ముజ్ జలసంధిని దాటాయి. వీటిలో 65 వేల టన్నుల రసాయన ఎరువులు తీసుకొస్తున్న రెండు నౌకలు శనివారం ఈ మార్గం గుండా వచ్చాయి. అంతకుముందు రోజు లక్ష టన్నులకు పైగా ముడి చమురుతో 'దేశ్ సురక్ష' ట్యాంకర్, 18,732 టన్నుల సరుకుతో 'ప్రభు పార్వతి' నౌక ఇదే మార్గం గుండా భారత్‌కు వచ్చాయి.

EDITORIAL



అదుపుతప్పి బస్సు బోల్తా

- **ప్రమాదంలో సుమారు 30 మందికి గాయాలు**
- **ఆసుపత్రులకు తరలింపు**

ప్రజానావ, వనపర్తి: వనపర్తి జిల్లా పెబ్బేరు సమీపంలోని జాతీయ రహదారి ఎన్‌హెచ్–44పై సోమవారం ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రోడ్డు మధ్యలో బోల్తా పడిన ఘటన కలకలం రేపింది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 61 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో సుమారు 30 మంది ప్రయాణికులు గాయపడినట్లు ప్రాథమిక సమాచారం వెల్లడించింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, తోటి ప్రయాణికులు సహాయక చర్యలు చేపట్టి బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమించారు. బస్సులో ఇద్దరు వ్యక్తులు ఇరుక్కుపోవడంతో వారిని సురక్షితంగా బయటకు తీసేందుకు సహాయక సిబ్బంది, స్థానికులు ప్రత్యేకంగా ప్రయత్నాలు నిర్వహించి బయటకు తీసినట్లు సమాచారం. ప్రమాదంలో గాయపడిన వారిని వెంటనే పెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన కొందరిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రితో పాటు కర్నూల్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. అనంతరం కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.


రామాలయ అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేస్తా

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **మధిర సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి దంపతులు**



ప్రజానావ, ఖమ్మం/మధిర: మధిర పట్టణంలోని ప్రసిద్ధ పురాతన సీతారామచంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణం, సమగ్ర అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. సోమవారం ఆయన తన సతీమణి నందిని విక్రమార్కతో కలిసి ఆలయాన్ని సందర్శించగా, ఉప ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికింది. అర్చకులు జనార్ధనాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేదాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, భక్తులు, వర్తక, వ్యాపార ప్రముఖులు ఆలయ పునర్నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతూ డిప్యూటీ సీఎంకు వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన భట్టి విక్రమార్క ఆలయ భూములు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైఖానస ఆగమ శాస్త్ర నియమాలను అనుసరించి ఆలయ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కల్యాణ మండపం పరిసరాల్లోని ఖాళీ భూమిని ఆలయానికి దానంగా ఇవ్వడం లేదా ప్రత్యామ్నాయంగా భూమి సేకరణ చేపట్టడం ద్వారానే రామాలయ పునర్నిర్మాణం సాధ్యమవుతుందని స్థానిక అర్చకులు, నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పట్టణంలోని మరో ప్రాచీన ఆలయమైన మృత్యుంజయ స్వామి ఆలయ అభివృద్ధికి గతంలో ఇచ్చిన హామీని మాజీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు గుర్తు చేయగా, ఆ అంశం కూడా పరిశీలనలో ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో ఆలయాల అభివృద్ధికి సంబంధించి ఆగమ శాస్త్ర పండితుల సలహాలు, ప్రతిపాదనలు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఇదే సమయంలో ఆలయ ఉద్యోగుల సమస్యలపై కూడా డిప్యూటీ సీఎం స్పందించారు. మృత్యుంజయ స్వామి ఆలయంతో పాటు రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది జీతభత్యాల సమస్యలను పరిష్కరించాలని రాధా అనే ఉద్యోగిని అందజేసిన వినతిపై సానుకూలంగా స్పందించిన ఆయన, ఈ అంశంపై వెంటనే సమగ్ర నివేదిక సమర్పించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌ను ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, కమిషనర్ ఇజ్రాయిల్ పాల్, కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సూరంశెట్టి కిషోర్, ఆలయ కమిటీ ప్రతినిధి రాజశేఖర్, కౌన్సిలర్లు, వర్తక ప్రముఖులు కోనా జనార్దన్ రావు, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, శివరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





బిల్లులు విడుదల కాలేదంటూ ప్రభుత్వ పాఠశాలకు తాళం

- **దానవాయిగూడెంలో ఉద్రిక్తత**
- **అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు తాత్కాలిక తరగతులు**
- **తాళం వేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు**
- **ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చిన పోలీసులు**

ప్రజానావ, ఖమ్మం: ఖమ్మం నగరంలోని దానవాయిగూడెం ప్రభుత్వ పాఠశాల వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాల అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు సుదీర్ఘకాలంగా విడుదల కాలేదని ఆరోపిస్తూ కాంట్రాక్టర్ చల్లా అయోధ్య వినూత్న నిరసనకు దిగారు. ప్రభుత్వం నుంచి తనకు రావాల్సిన బకాయిలు చెల్లించడం లేదంటూ పాఠశాల ప్రధాన గేటుకు తాళం వేయడంతో ఉదయం విధులకు వచ్చిన ఉపాధ్యాయులు, చదువుకోడానికి వచ్చిన విద్యార్థులు పాఠశాలలోకి ప్రవేశించలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో పాఠశాల గేటు వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం కాంట్రాక్టర్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాల ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మన ఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు, మరమ్మతు పనుల కోసం దాదాపు రూ.13 లక్షలు తన సొంత నిధులతో పాటు అప్పులు చేసి ఖర్చు చేసినట్లు అయోధ్య తెలిపారు. పనులు పూర్తై చాలా కాలం గడిచినా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల భారం పెరగడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. బిల్లుల కోసం తాను తిరగని కార్యాలయం లేదని, మున్సిపల్ కార్యాలయం, ఏఈ, ఈఈ కార్యాలయాలతో పాటు జిల్లా కలెక్టర్‌ను కూడా కలిసి సమస్య వివరించినప్పటికీ పరిష్కారం కాలేదని ఆరోపించారు. అధికారులు ఒకరిపై ఒకరు బాధ్యతలు నెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలకు తాళం పడటంతో విద్యార్థులు తొలుత పాఠశాల బయట చెట్ల కింద వేచి ఉండగా, అనంతరం వారి చదువుకు అంతరాయం కలగకుండా ఉపాధ్యాయులు సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రానికి తరలించి అక్కడ తాత్కాలికంగా తరగతులు నిర్వహించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని కాంట్రాక్టర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం పాఠశాల గేటు తాళాలు తొలగించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. రాష్ట్రవ్యాప్తంగా చిన్న అభివృద్ధి పనులు చేపట్టిన పలువురు కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను విడుదల చేయాలని బాధితులు కోరుతున్నారు.

భక్తాంజనేయ స్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం

- **పారిశ్రామికవేత్త పాల్గొన్న వంగ రాజేశ్వర్‌రెడ్డి**
- **భక్తిశ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు**

ప్రజానావ, సిద్దిపేట: నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో యువ నాయకుడు, పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని ప్రార్థించారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయాలు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యం, సేవాభావం, భక్తి తత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట గ్రామ సర్పంచ్ సంగు పురేందర్, గట్ల మల్యాల మాజీ ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఓజల్, గోవిందారం రవి, ముత్యాల కరుణాకర్‌తో పాటు గ్రామ ప్రజలు, భక్తులు, యువకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ ఏఈ



ప్రజానావ, ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సోమవారం రాత్రి ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) శ్రీనివాస్ లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. అశ్వారావుపేట మండల కేంద్రంలోని దోంతు కుంట చెరువులో స్థానిక రైతులు మట్టిని తవ్వుకుని తరలించుకునేందుకు అనుమతుల విషయంలో ఏఈ శ్రీనివాస్ రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. పెద్ద మొత్తంలో లంచం డిమాండ్ చేయడంతో ఏం చేయాలో తెలియని రైతులు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రైతుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో నిఘా ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి రైతులకు సంబంధించిన వ్యక్తి నుంచి ఏఈ శ్రీనివాస్ రూ.2 లక్షల నగదును స్వీకరిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న అధికారులు లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

యూరియా యాప్ రద్దయ్యే వరకూ రైతు ఉద్యమం

- **టేకులపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించిన రైతు సంఘం నేతలు**



ప్రజానావ, భద్రాద్రి కొత్తగూడెం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా కొనుగోలుకు సంబంధించిన మొబైల్ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, అప్పటి వరకు రైతులు ఉద్యమాలు కొనసాగించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం () జిల్లా కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కల్తీ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం టేకులపల్లి మండల ఏఐకేఎంఎస్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కేంద్రం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం అధికారులకు వినతిప త్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మొబైల్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు విధానంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతా ల్లో సిగ్నల్ సమస్యల కారణంగా యాప్ సరిగా పనిచేయక రైతులు గంటల తరబడి నిరీక్షి ంచాల్సి వస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఎకరానికి రెండున్నర యూరియా బస్తాలు మాత్రమే అందిస్తు న్నారని, అది సరిపోకపోవడంతో కనీసం 10 బస్తాలు అందిం చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎరువులను సబ్సిడీపై సరఫరా చేయాలని, ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్న పంటకు సంబంధించి న బకాయి లను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అలాగే రోళ్లపాడు చెరువుకు సీతారామ ప్రాజెక్టు నీటిని మళ్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూరియా యాప్ విధానాన్ని రద్దు చేయ డం, మొక్కజొన్న బకాయిల చెల్లింపులు పూర్తయ్యే వరకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని, అవసరమైతే కలెక్టరేట్‌ను ముట్టడి స్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు గుగులోతు రామచంద్, మండల కార్యదర్శి భూక్య హర్ష్య, సహాయ కార్యదర్శి భూక్య నర్సింగ్, మేకల పొట్టయ్య, బానోత్ వెంక ట్రాం, ధరావత్ బిక్ష్యా, అనంతోజు చంద్రచారి, భూక్య రామకోటి, ఆంగోతు బిక్యా, కల్తీ బుచ్చిరా ములు, మాజీ ఎంపీటీసీ పూనెం బోర్రయ్య, మాజీ సర్పంచ్ భూక్య కిర్య తదితరులు పాల్గొన్నారు.



రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం

- **ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్**
- **నాణ్యమైన విత్తనాలు, ఎరువుల విక్రయంపై ప్రత్యేక దృష్టి**
- **నంగునూరులో విత్తనాలు, ఎరువుల దుకాణాల తనిఖీ**

ప్రజానావ, సిద్దిపేట: రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిల్వ ఉంచిన విత్తనాల నాణ్యత, గడువు తేదీలు, ధరల జాబితా, విక్రయ విధానాలను పరిశీలించి వ్యాపారులకు పలు సూచనలు చేశారు. కాలం చెల్లిన విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించవద్దని స్పష్టం చేశారు. ఎంఆర్పీ కంటే అధిక ధరలు వసూలు చేయరాదని హెచ్చరించారు. రైతులకు ప్రతి కొనుగోలుపై తప్పనిసరిగా బిల్లులు అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సన్న వడ్ల విత్తనాలనే రైతులకు అందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం ద్వారా పంటల దిగుబడి పెరగడంతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వ్యాపారులను కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో రైతులు, విత్తన దుకాణాల యజమానులు, నంగునూరు యువత పాల్గొన్నారు.

మెదక్‌లో ఆకట్టుకున్న ప్రజా పాలన

99 రోజుల ప్రగతి ప్రణాళిక ఫొటో ఎగ్జిబిషన్

ప్రజానావ, మెదక్: ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వివిధ శాఖల సంక్షేమ వారోత్సవాల కార్యక్రమాలు విజయవంతంగా పూర్తైన సందర్భంగా మెదక్ కలెక్టరేట్‌లో జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసేందుకు చేపట్టిన ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికను మెదక్ జిల్లాలో అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా అమలు చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల కార్యక్రమాలను ఛాయాచిత్రాల రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ప్రజలు వీక్షించేందుకు ఈ చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పౌర సంబంధాల అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్రరాజు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





యథాతథంగా 8 ఇంక్లైన్ కాలనీ స్కూల్ బస్సుల సేవలు

- సమస్య పరిష్కరించిన ఐఎన్‌టీయూసీ జనక్ ప్రసాద్



ప్రజానావ, రామగుండం: 8 ఇంక్లైన్ కాలనీలో నివసిస్తున్న సింగరేణి కార్మి కుల పిల్లలు గోదావరిఖని, ఎన్‌టీపీసీ పరిధి లోని పాఠశాలలకు వెళ్లేం దుకు ఉపయోగిస్తున్న స్కూల్ బస్సుల కాంట్రాక్టు ముగియ డంతో విద్యార్థులు, వారి తల్లిదం(ప్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్న విషయం ఐఎన్‌టీ యూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యం లో ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి స్కూల్ బస్సుల సేవలను యథాతథంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని యాజ మాన్యాన్ని కోరారు. ఈ విజ్ఞప్తిపై యాజమాన్యం సానుకూలంగా స్పందిం చి అత్యవసరంగా స్కూల్ బస్సులను తిరిగి నడిపేందుకు నిర్ణయం తీసు కుంది. దీంతో 8 ఇంక్లైన్ కాలనీ నుంచి గోదావరిఖని, ఎన్‌టీపీసీ ప్రాంతా ల్లోని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు మళ్లీ రవాణా సౌకర్యం అందుబా టులోకి వచ్చింది. ఈ సదుపాయాన్ని సంబంధిత కార్మికులు వినియోగిం చుకోవాలని జనక్ ప్రసాద్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారంలో ఐఎన్‌టీయూసీ ఎల్ల ప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని తెలిపారు.

సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్‌ను కలిసిన జనక్ ప్రసాద్



ప్రజానావ, రామగుండం: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీగా నూతనంగా నియమితులైన ఎన్. శ్రీధర్‌ను తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్ సోమవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌కు జనక్ ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సింగరేణి లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, కార్మికులకు సంబంధించిన పలు అంశాలపై వారితో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, సింగరేణి సంస్థకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

సింగరేణిలో అవినీతిపై ఎందుకు స్పందించడం లేదు?

- సింగరేణిలో ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యానికి మద్దతుదారులుగా మారాయి
- టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

ప్రజానావ, రామగుండం: సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యానికి మౌత్‌పీస్‌లుగా మారాయని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. యాజమాన్యం ఇవ్వా ల్సిన సమాధానాలను సైతం వారి తరపున వకాల్తా పుచ్చుకుని జాతీయ సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు స్పందించ డం విచిత్రంగా ఉందని విమర్శించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తితో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులకు సరైన పనిముట్లు, కనీసం తాగేందుకు స్వచ్ఛమైన నీరు, మెరుగైన వైద్య సదుపాయాలు లేకపోయినా గుర్తింపు సంఘాలు స్పందించడం లేదని ఆరోపించారు. అలాగే సింగరేణిలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న భారీ ఆర్థిక అవకతవకలపై కూడా ప్రశ్నించకుండా యాజమాన్యానికి మద్దతుగా వ్యవహరించడం బాధాకర మన్నారు. బొగ్గు మాయం అయిందని లేదా అక్రమంగా విక్రయించారని తాము ఆరోపించడం లేదని, అయితే సంస్థ వెబ్‌సైట్‌లో చూపుతున్న 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఎక్కడ ఉన్నాయో చూపించాలని డిమాండ్ చేశారు. ఉత్పత్తి కాని బొగ్గును అధికంగా చూపడం వల్ల సంస్థకు, కార్మిక లకు వందల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. లేని ఉత్పత్తిని చూపడం వల్ల ఆదాయపు పన్ను, సెస్, రాయల్టీ, కాంట్రాక్టర్లకు అదనపు చెల్లింపుల రూపంలో ఆర్థిక భారం పడుతోందని, ఈ అంశాలపై ప్రశ్నిస్తే తప్పేంటని నిలదీశారు. జాతీయ సంఘాలు ప్రభుత్వానికి, యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరించడం మానుకోవాలని సూచిం చారు. ఈ సమావే శంలో టీబీజీకేఎస్ నాయకులు సీనియర్ వైస్ ప్రెసిడెం ట్ నూనె కొము రయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, జూవెంద్ పాషా, చెల్పూరి సతీష్, పోలాడి శ్రీనివాస్‌రావు, చల్ల రవీందర్ రెడ్డి, ఇందూరు సత్యనారాయణ, మొదుంపల్లి రాజేశం, వాసర్ల జోసెఫ్, పల్లె సురేందర్, పులిపాక శంకర్, రోడ్డ సంపత్, అప్పర్ పాషా, ఉప్పలేటి తిరుపతి, అడ్డగట్ల గోపి, నూతి రాజ్‌కుమార్, దండే రవి తదితరులు పాల్గొన్నారు.



Singareni news



విద్యార్థిగా మారి.. పాఠాలు విని

- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో కలెక్టర్ తనిఖీ

ప్రజానావ, సిరిసిల్ల : నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు బోధన చేస్తున్న తీరును వారితో కలిసి కూర్చుని పరిశీలిస్తూ.. పాఠ్యాంశం విన్నారు. ఎల్లారెడ్డిపేట మండ లం దుమాలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎం ఆర్ఎస్) విద్యాలయంలో సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పాఠ్యాంశం ఉపాధ్యాయుడు బోధిస్తుం డగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చున్నారు. పాఠ్యాంశం బోధనను స్వయంగా పరిశీలించారు. పూర్తి అయిన తర్వాత దానిపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం డైనింగ్ హాల్ కు వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా.. ముందుగా మెనూ పరిశీలించి.. సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదవాలని, ప్రభుత్వ వసతుల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి. చదువులో రాణించి.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షిం చారు. లైబ్రరీ లో పుస్తకాలతోపాటు దిన పత్రికలు చదవాలని తెలిపారు. దీంతో అన్ని విషయాలపై అవగాహన వస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ఈ పరిశీలనలో ప్రిన్సిపాల్ ఫాతిమా, ఎంపీడీఓ సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి

- బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుంది
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- కోనరావుపేట మండల కేంద్రంలో బూత్ లెవల్ ఏజెంట్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



ప్రజానావా, కోనరావుపేట: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు కోనరావుపేట మండల కేంద్రంలో బూత్ లెవల్ ఏజెంట్లకు నిర్వహించిన అవగాహన సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండా పరిధిలో హనుమాన్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో విప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగు తోందన్నారు. బీఎల్‌ఏలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్‌ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పని సరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతి నిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపా రు. ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్‌ఓలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో సుమారు 50 వేల ఓట్లు అనమలిష్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు.. ఎన్నికల్లో తిరిగినట్లుగా మళ్లి బిఎల్ఏ ఇంటి ఇంటికి తిరిగి ఓట్ల సవరణలో ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు, విదేశాల్లో చదువుకుంటున్న వారి వివరాలను కుటుంబ సభ్యులు బీఎల్‌ఏలకు అందించాలని చెప్పారు. అవసరమైతే కుటుంబ సభ్యులు అఫిడవిట్ రూపంలో సంబంధిత అధికారులకు వివరాలు సమర్పించాలని తెలిపారు. అనేక గ్రామాల్లో ఇప్పటికే 80 శాతానికి పైగా ఓటరు మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో బీఎల్‌ఏలకు శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించామని చెప్పారు. బీజేపీ ఓట్ల సవరణ పేరుతో ప్రశ్నించే గొంతుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తుంది. ఈ సందర్భంగా బీజేపీ ప్రశ్నించే గొంతుల ను అణచివేసేందుకు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిం చారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగా ణలో కూడా సుమారు 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మొన్నటి తమిళనాడు ఎన్నికలలో మాజీ ముఖ్య మంత్రి స్టాలిన్ స్వంత నియోజకవర్గంలో సుమారు 30 వేల ఓట్లు తొలగించడం వలన వారు ఓడిపోవడం జరిగిందన్నా రు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడు కోవాలని విప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాలుగొన్నారు.

ఓటర్లు ఉన్న ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారం అందించాలి

- ప్రతి ఓటర్ పాస్ పోర్ట్ సైజ్ ఫొటో బీఎల్‌ఓలకు ఇవ్వాలి
- ఫారాలు నింపడంలో సహాయం చేసి.. సేకరించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎస్ఐఆర్ ప్రక్రియపై రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



ప్రజానావ, సిరిసిల్ల : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఓటర్లు ఉన్న ప్రతి ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారాలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తో కలిసి జిల్లాలోని తహసీల్దార్లతో జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మండలాల వారీగా ఎస్ఐఆర్ కింద ఎన్ని ఎన్యూమరేషన్ ఫారాలు అందించారో ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ఇప్పటిదాకా 70 శాతం పూర్తి అయిందని తెలిపారు. మిగతా పంపిణీ వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటర్లు ఉన్న ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారం అందించాలని స్పష్టం చేశారు. బీఎల్ఓ లు ఈ లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఓటర్ ఫారం నింపి దానితో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోను బీ ఎల్ఓ లకు అందించాలని సూచించారు. ఫారాలు నింపడంలో సహాయం చేయాలని తెలిపారు. నింపిన ఫారాలు సరిచూసుకుని ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ అంతా పకడ్బందిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని తహసీల్దార్లు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసి లోతట్టు ప్రాంతాలు జలమయం అయినా, రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న, పంటలు పాడైన, ఇండ్లు కూలిన, పశువులు చనిపోయిన, మనుషులు మృతిచెందిన ఆ వివరాలను తహసీల్దార్లు సేకరించి.. ఉన్నతాధికారులకు పంపాలని సూచించారు. చెరువులు, రిజర్వాయర్లు నిండి మత్తడి దూకే పరిస్థితుల్లో ప్రజలను అటు వైపు వెళ్లకుండా పోలీస్ వారితో సమన్వయం చేసుకుని బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న చోట ఆయా శాఖల అధికారులతో మరమ్మత్తు చేయించి.. రాకపోకలు సాఫీగా సాగేలా చూడాలని సూచించారు.

త్వరితగతిన పరిష్కరించాలి

భూ భారతి, సాదాబైనామా దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రెవెన్యూ డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, రెవెన్యూ రికార్డుల లో నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారీగా భూ వివరాల భౌవీకరణ తదితర అంశాలను నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో వేములవాడ ఆర్డీఓ కె.ఎస్.బి. కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్

ప్రజానావ, వరంగల్ : వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన శ్రీ భద్రకాళీ దేవస్థా నాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా వల్లభ గణపతిని దర్శించుకుని అనంత రం ఆలయంలో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ మహామండపంలో మహదాశీ ర్వచనం నిర్వహించారు. ఆలయ అధికారులు నితిన్ నబీన్‌కు అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి, ఆలయ స్థల పురాణాన్ని వివరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, కె. లక్ష్మణ్, మార్తినేని ధర్మారావు, రావు పద్మ, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, డా. కాళీ ప్రసాద్, కొండేటి శ్రీధర్, గంటా రవికుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికే ఆదర్శం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి

బీసీ జేపీసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



ప్రజానావ, పెద్దపల్లి : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్ర స్థాయిలో నాలుగు అవార్డులు సాధించడం జిల్లాకు గర్వకారణమని బీసీ జేపీసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భం గా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు. అనంత రం ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, వైద్యులు మనుషుల రూపంలో ఉన్న దేవుళ్లని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్య త్తులో కూడా మరిన్ని అవార్డులు సాధించి, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేవీసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష, జిల్లా ఉపాధ్యక్షుడు కొండి సతీష్, మహిళా కన్వీనర్ సిరవేని స్వప్న, కోమటిపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేయాలి

- జులై 1న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయాలి
- సీపీఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



ప్రజానావ. పెద్దపల్లి : అర్హులైన నిరుపేదలకు ఇంది రమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ పెద్దపల్లి మండల సమితి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలకు స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అలాగే ఎలాంటి స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని చెబుతూనే మరోవైపు వరంగల్లో ఇండ్లులేని పేదల గుడిసెలు వేసుకుంటే కాంగ్రెస్ వాటిని తొలగించడం దుర్మార్గమైన చర్య అని దీనిపైన రేవంత్ రెడ్డి సమా ధానం చెప్పాలని ఆయన నిలదీశారు. రాష్ట్రవ్యా ప్తంగా అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాల ని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో జూలై 1న కలెక్టరేట్ల ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందని జిల్లా లోని ప్రజలందరూ కలెక్టరేట్ ముట్టడికి హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇరాన్ అమెరికా యుద్ధాన్ని ఆపలేని అసమర్థత ప్రధాని మోదీ అని, ప్రధాని మోది ట్రంప్ కు భయపడుతు న్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, కొందరు బిజెపి నాయకులు బెంగాల్ తరహా లోనే ఎస్ఐఆర్ ప్రక్రియ చేపడతామని చెప్పడం వారి అవివేకానికి నిదర్శన మని, తెలంగాణలో ఒక్క ఓటు కూడా పోకుండా ఎస్ఐఆర్ నిర్వహించాలని అధికారులను డిమాండ్ చేశారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వంపై మతోన్మాదా నికి వ్యతిరేకంగా సిపిఐ పార్టీ వామపక్షాలు కలిసి పోరాటం చేస్తాయని ఆయన తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పెద్దపెల్లి మండల అధ్యక్షులు రమేష్ వినతి పత్రం అందించగా త్వరలోనే ఈ విషయమై మంత్రులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సునీల్ సిపిఐ కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య, పెద్దపల్లి మండల పట్టణ కార్యదర్శులు రమేష్, నవీన్, కల్లేపల్లి రవి, జింక విటల్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు బాలసాని లెనిన్, జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల క్రితం తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డేలో 26 ఫిర్యాదుల స్వీకరణ

- ఫిర్యాదులను పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలి
- అదనపు ఎస్పీ చంద్రయ్య



ప్రజానావ, సిరిసిల్ల : ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీ లించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందని జిల్లా అదనపు ఎస్పీ డి. చంద్రయ్య అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులను అదనపు ఎస్పీ చంద్రయ్య స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ బాధితుల సమస్యలను చట్టపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ ఆదేశించారు. అనంతరం అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యా దులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలిం చాలని సూచించారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని అదనపు ఎస్పీ తెలిపారు.

రేపటి నుంచి చేపల వేట నిషేధం



ప్రజానావ, సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎగువ మానే రు, మధ్య మానేరు జలాశయా లతో పాటు అన్నపూర్ణ రిజర్వా యర్‌లో జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపల వేట, చేపల విక్రయాలను నిషేధించినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య తెలిపారు. చేపల సంతతి పెంపు, సంరక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నా రు. నిషేధాజ్ఞ లను ఉల్లంఘించి చేపల వేట నిర్వహిస్తే వలలు, తెప్పలు తదితర పరికరాలు స్వాధీనం చేసుకుని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిందితుల తరఫున వాదించం

- తేల్చిచెప్పిన ఫైజాబాద్ బార్ అసోసియేషన్
- సీబీఐ విచారణకు డిమాండ్
- తక్షణ విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ
- ముదిరిన అయోధ్య రామాలయ విరాళాల వివాదం



న్యూఢిల్లీ/అయోధ్య: అయోధ్య రామాలయంలో భక్తుల విరాళాల దుర్వినియోగం ఆరోపణల వ్యవహారం రోజురోజుకూ మరింత తీవ్రరూపం దాల్చుతోంది. ఈ కేసులో అరెస్టైన ఎనిమిది మంది నిందితుల తరఫున తమ సంఘానికి చెందిన ఏ న్యాయవాది కూడా కోర్టులో వాదించరాదని ఫైజాబాద్ బార్ అసోసియేషన్ సోమవారం ఏకగ్రీవంగా తీర్మానించింది. అదే సమయంలో ఈ వ్యవహారంపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ హైకోర్టును, అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించింది. బార్ అసోసియేషన్ తీర్మానం ప్రకారం నిందితుల తరఫున వాదించే సభ్యులపై రూ.5 లక్షల జరిమానా విధిస్తారు. అలాగే ఆలయ ట్రస్టుతో అనుబంధం ఉన్న చంపత్‌రాయ్, అనిల్ మిశ్రా, గోపాల్‌రావులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ న్యాయపరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపింది. ఇదే సమయంలో సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందంతో కాలపరిమితి విధించి విచారణ జరపాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై అత్యవసర విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. "ఇంత అత్యవసరం ఏముంది? ఆకాశం కూలిపోదు అంటూ వేసవి సెలవుల అనంతరం జూలై 13 తర్వాత విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. కేసులో అరెస్టైన ఎనిమిది మందిని అవినీతి నిరోధక ప్రత్యేక కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరచగా, మరో రెండు వారాలపాటు న్యాయస్థాన కస్టడీకి పంపింది. రామాలయంలో హుండీ నగదు, విలువైన వస్తువుల లెక్కింపులో వీరు విధులు నిర్వర్తించిన వారేనని దర్యాప్తు సంస్థలు తెలిపాయి.

సిబ్బందిని మార్చాలని చెప్పినా..

ఇక ఆలయంలో నగదు లెక్కించే సిబ్బందిని మూడు నెలల క్రితమే మార్చాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచించినప్పటికీ, ఆలయ ట్రస్టు అంగీకరించలేదని బ్యాంకు వర్గాలు పేర్కొన్నాయి. అయితే దీనిపై ట్రస్టు స్పందించలేదు. ఈ వ్యవహారం రాజకీయంగా కూడా దుమారం రేపుతోంది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించగా, బీజేపీ మాత్రం నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా దోషులకు ఆదర్శప్రాయమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే ప్రకటించారు. కాగా, విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై ఆలయ ట్రస్టు విజ్ఞప్తితో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ)ను ఏర్పాటు చేసింది. దర్యాప్తు నివేదిక ఆధారంగా ఇప్పటికే ఎనిమిది మందిని అరెస్టు చేయగా, అసలు సూత్రధారులు ఇంకా బయటే ఉన్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

యమునా ఒప్పంద వివరాలు వెల్లడించాలి

- రాజస్థాన్ - హర్యానా తాజా ఎంఓయూపై మాజీ సీఎం డిమాండ్

జైపూర్: యమునా జలాల ప్రాజెక్టుకు సంబంధించి హర్యానాతో తాజాగా కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం (ఎంఓయూ) పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సోమవారం డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలకు నేరుగా సంబంధించిన ఇంత కీలకమైన ఒప్పందాన్ని గోప్యంగా ఉంచడం సరికాదని, ప్రజలకు దాని నిబంధనలు తెలుసుకునే హక్కు ఉందని ఆయన పేర్కొన్నారు. 2024 ఫిబ్రవరి 17న కుదిరిన గత ఎంఓయూను కూడా లోక్‌సభ ఎన్నికల వరకు బహిర్గతం చేయలేదని గెహ్లోట్ ఆరోపించారు. ఆ ఒప్పందంలో ముందుగా హర్యానా కు 24 వేల క్యూసెక్కుల నీరు కేటాయించి, మిగిలిన నీటిని రాజస్థాన్‌కు ఇవ్వాలనే నిబంధన ఉన్నట్లు తర్వాత వెల్లడైందని చెప్పారు. తాజా ఒప్పందంలో కూడా ఇదే విధమైన నిబంధన ఉంటే, 1994 యమునా జలాల పంపిణీ ఒప్పంద స్ఫూర్తికి విరుద్ధమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందుబాటులో ఉన్న నీటి పరిమాణానికి అనుగుణం గా రాష్ట్రాల మధ్య పంపిణీ జరగాలే తప్ప, ఒక రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వకూడదని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సమక్షంలో సోమవారం న్యూఢిల్లీ లో రాజస్థాన్, హర్యానా ప్రభుత్వాలు యమునా జలాల ప్రాజెక్టుకు సంబంధించిన తాజా ఎంఓయూ పై సంతకాలు చేశాయి.

సీఎన్ఎన్‌పై పరువునష్టం దావాకు అమెరికా సుప్రీం బ్రేక్

- 300 మిలియన్ డాలర్ల దావాను పునరుద్ధరించేందుకు నిరాకరణ
- ట్రంప్ మాజీ న్యాయవాది అలన్ డెర్షోవిట్జ్‌కు ఎదురుదెబ్బ



ఎలాంటి ఆధారాల్లేవు..

వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరఫున 2020 అభిశంసన (ఇంపీచ్‌మెంట్) విచారణలో వాదించిన ప్రముఖ న్యాయవాది అలన్ డెర్షోవిట్జ్ దాఖలు చేసిన 300 మిలియన్ డాలర్ల పరువునష్టం దావాను పునరుద్ధరించేందుకు అమెరికా సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. దీంతో సీఎన్ఎన్‌కు వ్యతిరేకంగా ఆయన చేపట్టిన న్యాయపోరాటానికి మరో ఎదురుదెబ్బ తగిలింది. సుప్రీంకోర్టు ఈ కేసును విచారణకు స్వీకరించకుండా సంక్షిప్త ఉత్తర్వులు జారీ చేసింది. అయితే న్యాయమూర్తులు నీల్ గోర్సచ్, క్లారెన్స్ థామస్ మాత్రం భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు లేదా ప్రముఖులు పరువునష్టం కేసులు వేయడంలో ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టపరమైన ప్రమాణాలను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఇంపీచ్‌మెంట్ విచారణ సందర్భంగా తాను చేసిన వ్యాఖ్యల్లో కొంత భాగాన్ని మాత్రమే ప్రసారం చేసి, తన ఉద్దేశాన్ని వక్రీకరించేలా సీఎన్ఎన్ చూపించిందని డెర్షోవిట్జ్ ఆరోపించారు. దాంతో తాను అసంబద్ధంగా మాట్లాడిన వ్యక్తిలా ప్రజల్లో భావన కలిగిందని ఆయన కోర్టును ఆశ్రయించారు. అయితే తాము ఆయన పూర్తి వ్యాఖ్యలను ప్రత్యక్ష ప్రసారంలో ప్రసారం చేశామని, అనంతరం వివరణ ఇచ్చేందుకు రెండుసార్లు అవకాశం కూడా కల్పించామని సీఎన్ఎన్ వాదించింది. ఇతర మీడియా సంస్థలు కూడా ఆయన వ్యాఖ్యలను ఇదే విధంగా అర్థం చేసుకున్నాయని, ఉద్దేశపూర్వకంగా వక్రీకరించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంది. దిగువ కోర్టులు కూడా సీఎన్ఎన్ దురుద్దేశంతో తప్పుడు సమాచారాన్ని ప్రసారం చేసింది అని నిరూపించడంలో డెర్షోవిట్జ్ విఫలమయ్యారని పేర్కొంటూ ఆయన దావాను ఇప్పటికే కొట్టివేశాయి. అదే నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కూడా కొనసాగించింది.



వెంటాడుతున్న భూకంప బీభత్సం

- వెనిజులాలో 1,700 దాటిన మృతుల సంఖ్య
- మరోసారి ప్రకంపనలు.. సహాయక చర్యలకు అంతరాయం
- శిథిలాల కింద బాధితుల కోసం కొనసాగుతున్న గాలింపు

లాగ్వైరా: గతవారం వరుసగా సంభవించిన రెండు భారీ భూకంపాలతో తీవ్రంగా దెబ్బతిన్న వెనిజులాలో సహాయక చర్యలు ఐదో రోజూ కొనసాగుతున్నాయి. ఉత్తర రాష్ట్రం లా గ్వైరాలో సోమవారం 4.6 తీవ్రతతో మరోసారి భూప్రకంపనలు సంభవించడంతో సహాయక బృందాలు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఇప్పటివరకు మృతుల సంఖ్య 1,700 దాటినట్లు ప్రభుత్వం వెల్లడించింది. భూకంపం సంభవించి ఐదు రోజులు గడుస్తుండటంతో శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు కొనసాగుతున్నప్పటికీ, ప్రాణాలతో బయటపడే అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయని సహాయక సంస్థలు చెబుతున్నాయి. వేలాది మంది నిరాశ్రయులుగా మారడంతో మానవతా సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చుతోంది. సోమవారం సంభవించిన ప్రకంపనలతో రాజధాని కారకాస్‌లో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం అనంతరం భద్రతా తనిఖీల కోసం మెట్రో సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా ప్రకంపనల వల్ల అదనపు నష్టం జరిగినట్లు వెంటనే సమాచారం రాలేదని అధికారులు తెలిపారు. విపత్తు సహాయక చర్యలకు అమెరికా కూడా మద్దతు అందిస్తోంది. సుమారు 300 మంది అత్యవసర సహాయక సిబ్బంది, రోజుకు రెండు డజన్ల సైనిక రవాణా విమానాల ద్వారా సహాయక సామగ్రిని పంపుతున్నట్లు అమెరికా వెల్లడించింది. లా గ్వైరా నౌకాశ్రయం మరమ్మతులు, విమానాశ్రయ నిర్వహణలోనూ అమెరికా బృందాలు సహకరిస్తున్నాయి. భవనాల నష్టంపై ప్రభుత్వ అంచనాలు, అంతర్జాతీయ సంస్థల అంచనాల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ప్రభుత్వం 855 భవనాలు దెబ్బతిన్నాయని చెబుతుండగా, నాసా ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 58,870 భవనాలు దెబ్బతిన్నట్లు లేదా కూలిపోయినట్లు వెల్లడించింది. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం వెనిజులాలో దాదాపు 68 లక్షల మంది ఈ విపత్తు ప్రభావానికి గురయ్యే అవకాశం ఉంది. కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడంతో వేలాది మంది తమ బంధువుల ఆచూకీ కోసం ఆన్‌లైన్ డేటాబేస్‌లను ఆశ్రయిస్తున్నారు.

ప్రజా పనుల్లో నిర్లక్ష్యం సహించం

- ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్
- అభివృద్ధి, శాంతిభద్రతలపై సుదీర్ఘ సమీక్ష
- పనిచేయని కాంట్రాక్టర్లపై ఎఫ్ఐఆర్‌లకు ఆదేశం
- విద్యుత్ చోరీ, పశువుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం



మొరాదాబాద్ : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోమవారం మొరాదాబాద్ సర్క్యూట్ హౌస్‌లో అభివృద్ధి పనులు, రెవెన్యూ, శాంతిభద్రతలపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రజా ప్రయోజనాల పనుల్లో ఏ స్థాయిలోనైనా నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన, గో సంరక్షణ తదితర పథకాల అమలుపై అధికారులకు బాధ్యతలు నిర్దేశిస్తూ, నిర్లక్ష్య కాంట్రాక్టర్లు, విద్యుత్ చోరీదారులు, పశువుల అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ కింద పైపులైన్ల కోసం రహదారులు తవ్వి తిరిగి మరమ్మతులు చేయని కాంట్రాక్టర్లపై వెంటనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని స్పష్టం చేశారు. పరిశుభ్రమైన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఎక్కువ మందికి పైప్‌డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే రోడ్లపై ఒక్క వీధి పశువు కూడా కనిపించకుండా చర్యలు తీసుకోవాలని, గోశాలల్లో మేత, వైద్య సదుపాయాలు మెరుగ్గా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద నాణ్యమైన సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారం తగ్గించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ చోరీ నియంత్రణ కోసం జిల్లా యంత్రాంగం, విద్యుత్ శాఖ సంయుక్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.

లైన్‌పార్‌కు దౌ దయాల్ ఖన్నా పేరు

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోమవారం మొరాదాబాద్‌లోని లైన్‌పార్ ప్రాంతానికి మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే, రామజన్మభూమి ఉద్యమం లో కీలకంగా పనిచేసిన దౌ దయాల్ ఖన్నా పేరు పెట్టనున్నట్లు ప్రకటించారు. మొరాదాబాద్‌లో రూ.365 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టనున్న 63 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవా లు నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. దౌ దయాల్ ఖన్నా తన జీవితాన్ని శ్రీరామ జన్మభూమి ఉద్యమానికే అంకితం చేశారని, ఆయన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు యోగి తెలిపారు. 1983లో ఏర్పాటైన శ్రీరామ జన్మభూమి ముక్తి యజ్ఞ సమితికి తన గురువు మహంత్ అవైద్యనాథ్ అధ్యక్షుడిగా వ్యవహరించగా, దౌ దయాల్ ఖన్నా ప్రధాన కార్యదర్శిగా ఉద్యమాన్ని ముందుండి నడిపించారని యోగి గుర్తు చేశారు. ఇదిలా ఉండగా, గోండాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు సర్దార్ వల్లభభాయ్ పటేల్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌గా పేరు మారుస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ప్రభాత్ కుమార్ వర్మ చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు

- తీవ్రంగా ఖండించిన భారత్
- ఇది ప్రత్యక్ష దురాక్రమణ.. ప్రాంతీయ శాంతికి ముప్పు: విదేశాంగ శాఖ ప్రకటన

న్యూఢిల్లీ: అఫ్గానిస్థాన్ భూభాగంపై పాకిస్థాన్ చేపట్టిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో మహిళలు, చిన్నారులతో సహా పలువురు పౌరులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పాకిస్థాన్ చర్యను అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన బహిరంగ దురాక్రమణగా, ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ప్రత్యక్ష ముప్పుగా అభివర్ణించింది. ఈ మేరకు సోమవారం విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ప్రకటన విడుదల చేసింది. సరిహద్దులు దాటి హింసకు పాల్పడడం ద్వారా అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునే పాకిస్థాన్ నిర్లక్ష్య వైఖరి మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించింది. మరోవైపు, అఫ్గాన్ సరిహద్దు సమీపంలో నిర్వహించిన భూ సైనిక చర్యతో పాటు సరిహద్దు దాటి చేపట్టిన దాడుల్లో 29 మంది మిలిటెంట్లను హతమార్చినట్లు పాకిస్థాన్ ప్రకటించింది. అయితే నివాస ప్రాంతాలపై జరిపిన వైమానిక దాడుల్లో 36 మంది పౌరులు, వారిలో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని, మరో 163 మంది గాయపడ్డారని అఫ్గానిస్థాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. ఈ ఆరోపణలపై పాకిస్థాన్ వెంటనే స్పందించ లేదు. కాగా, దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు భారత్ ప్రగాఢ సానుభూతి తెలిపింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు తమ పూర్తి మద్దతు కొనసాగుతుందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

అమెరికా - ఇరాన్ దాడులకు తాత్కాలిక విరామం

- నేడు దోహాలో కీలక చర్చలు
- హర్మూజ్ జలసంధి భద్రత, వాణిజ్య రవాణాపై ప్రధానంగా చర్చ
- పూర్తిస్థాయి శాంతి ఒప్పందంపై ఇప్పటికీ రాని స్పష్టత



వాషింగ్టన్: పశ్చిమాసియాలో ఇటీవల మళ్లీ ఉద్రిక్తంగా మారిన పరిస్థితులకు తాత్కాలికంగా ఊరట లభించే సూచనలు కనిపిస్తున్నాయి. పరస్పర దాడులను తాత్కాలికంగా నిలిపివేయాలని అమెరికా, ఇరాన్ నిర్ణయించుకున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఖతార్ రాజధాని దోహాలో ఇరు దేశాల ప్రతినిధుల మధ్య కీలక చర్చలు జరగనున్నాయి. ఈ సమావేశంలో హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకాయాన భద్రత, అంతర్జాతీయ రవాణా పునరుద్ధరణ, ప్రాంతీయ శాంతి భద్రతలతో పాటు ద్వైపాక్షిక ఉద్రిక్తతల నివారణపై ప్రధానంగా చర్చించనున్నట్లు సమాచారం. చర్చల కాలంలో వాణిజ్య నౌకల సురక్షిత ప్రయాణానికి సహకరించేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఇరాన్‌కు సంబంధించిన కొన్ని నౌకాశ్రయాలపై అమల్లో ఉన్న పరిమితులను సడలించే అంశాన్ని అమెరికా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే ఇది పూర్తి స్థాయి శాంతి ఒప్పందం కాదని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు పేర్కొంటున్నారు. ఇరాన్ అణు కార్యక్రమం, ఆర్థిక ఆంక్షలు, హర్మూజ్ జలసంధిపై భద్రతా ఏర్పాట్లు వంటి కీలక అంశాలపై ఇంకా తుది అంగీకారం కుదరాల్సి ఉంది. ఇటీవల హర్మూజ్ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలు పరస్పరం దాడులకు దిగాయి. 24 గంటల వ్యవధిలో అమెరికా రెండుసార్లు ఇరాన్ సైనిక స్థావరాలు, డ్రోన్ కేంద్రాలపై వైమానిక దాడులు నిర్వహించగా, గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ప్రతిదాడులు చేపట్టింది. దీంతో మళ్లీ యుద్ధ పరిస్థితులు తలెత్తే అవకాశాలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ పరిస్థితుల్లో దౌత్యపరమైన చర్చలకు అవకాశం కల్పించేందుకు ఇరు దేశాలు తాత్కాలికంగా కాల్పుల విరమణకు అంగీకరించినట్లు తెలుస్తోంది.

ఇంకా వీడని ప్రతిష్ఠంభన

అమెరికా – ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన తాత్కాలిక ఒప్పందం తర్వాత కూడా ఇరు దేశాల మధ్య కీలక విభేదాలు కొనసాగుతున్నాయి. యుద్ధానికి శాశ్వత ముగింపు పలికే ఒప్పందం కోసం దాదాపు 60 రోజుల గడువు ఉన్నప్పటికీ, తదుపరి చర్చలు ఎప్పుడు జరుగుతాయన్న విషయంలోనే ఇరు దేశాలు భిన్న ప్రకటనలు చేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖతార్‌లో మంగళవారం ఇరాన్‌తో సమావేశం జరుగుతుందని ప్రకటించగా, సమీప రోజుల్లో అమెరికాతో ఎలాంటి చర్చలు లేవని ఇరాన్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఆగస్టు మధ్య నాటికి ఇరాన్ అణు కార్యక్రమం, ఆంక్షల సడలింపు, అధిక శుద్ధి చేసిన యురేనియం నిల్వల భవిష్యత్తు తదితర అంశాలపై శాశ్వత ఒప్పందం కుదరాల్సి ఉంది. అయితే వారాంతంలో జరిగిన సైనిక దాడుల అనంతరం చర్చలు నిలిపివేస్తామని ఇరాన్ హెచ్చరించగా, ప్రస్తుతం ఇరు దేశాలు దాడులను నిలిపినట్లు కనిపిస్తున్నాయి. హర్మూజ్ జలసంధి విషయంలో కూడా విభేదాలు కొనసాగుతున్నాయి. తాత్కాలిక ఒప్పందం ప్రకారం వాణిజ్య నౌకల రాకపోకలకు మార్గం తెరిచి ఉందని అమెరికా చెబుతుండగా, జలసంధిపై నియంత్రణ తమదేనని ఇరాన్ స్పష్టం చేస్తోంది. నౌకలు తమ సూచించిన మార్గాల్లోనే ప్రయాణించాలని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ అంశమే ఇటీవల ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. ప్రస్తుతం నౌకల రాకపోకలు పునఃప్రారంభమైనప్పటికీ, యుద్ధానికి ముందు స్థాయికి ఇంకా చేరుకోలేదు. లెబనాన్ అంశం కూడా ప్రతిష్ఠంభనకు దారితీస్తోంది. ఇజ్రాయెల్ లెబనాన్ నుంచి పూర్తిగా వైదొలగిన తర్వాతే ఇతర అంశాలపై ముందుకు వెళ్లాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. మరోవైపు హెజ్‌బొల్లా పూర్తిగా నిరాయుధీకరణ జరిగే వరకు దక్షిణ లెబనాన్‌లో తమ బలగాలు కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రకటించింది. హెజ్‌బొల్లా మాత్రం ఆయుధాలు వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. ఈ పరిస్థితుల్లో లెబనాన్‌లో కొనసాగుతున్న చెదురుమదురు ఘర్షణలు అమెరికా–ఇరాన్ చర్చల పురోగతిపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రభుత్వానికి రూ.9,439 కోట్ల డివిడెండ్

- నాలుగు ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి భారీగా చెల్లింపులు
- అత్యధికంగా బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.2,811 కోట్లు
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు చెక్కుల అందజేత

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగానికి చెందిన నాలుగు ప్రధాన బ్యాంకులు 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వానికి మొత్తం రూ.9,439 కోట్ల డివిడెండ్‌ను సోమవారం చెల్లించాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), ఇండియన్ బ్యాంక్‌ల ప్రతినిధులు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు డివిడెండ్ చెక్కులను అందజేశారు. వీటిలో అత్యధికంగా బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.2,811 కోట్ల డివిడెండ్‌ను చెల్లించింది. పీఎన్‌బీ రూ.2,416 కోట్లు, కెనరా బ్యాంక్ రూ.2,397 కోట్లు, ఇండియన్ బ్యాంక్ రూ.1,815.05 కోట్ల డివిడెండ్‌ను ప్రభుత్వానికి అందజేశాయి. కెనరా బ్యాంక్ 2025–26 సంవత్సరానికి ఒక్కో ఈక్విటీ షేరుపై రూ.4.20 (ముఖ విలువ రూ.2పై 210 శాతం) డివిడెండ్ ప్రకటించింది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా ఒక్కో షేరుపై రూ.8.50 (ముఖ విలువపై 425 శాతం) డివిడెండ్‌ను ప్రకటించింది. బ్యాంకుల బలమైన ఆర్థిక పనితీరు, లాభదాయకత కారణంగానే ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించగలిగామని సంబంధిత బ్యాంకులు పేర్కొన్నాయి. ఆర్థిక సమగ్రత, రుణాల నాణ్యత మెరుగుదల, వినియోగదారుల సేవల విస్తరణతో పాటు 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా బ్యాంకింగ్ సేవలను మరింత బలోపేతం చేస్తామని వెల్లడించాయి.



సింధూర్ వీరులకు అత్యున్నత సైనిక పురస్కారాలు

- రాజీవ్ ఘాయ్, అవధేశ్ కుమార్ భారతికి 'సర్వోత్తమ్ యుద్ధ సేవా మెడల్'
- నౌకాదళాధిపతి కృష్ణ స్వామినాథన్‌కు 'పరమ్ విశిష్ట సేవా మెడల్'

న్యూఢిల్లీ: దేశ రక్షణలో అసాధారణ సేవలందించిన సాయుధ దళాలు, భారత తీర రక్షక దళానికి చెందిన 105 మంది అధికారులు, సిబ్బందిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ప్రతిష్ఠాత్మక సైనిక పురస్కారాలతో సత్కరించారు. రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన **డిఫెన్స్ ఇన్వెస్టిచర్ సెరిమనీ–2026 (ఫేజ్–2)**లో ఈ అవార్డులను ప్రదానం చేశారు. గత ఏడాది చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో కీలక పాత్ర పోషించిన లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవధేశ్ కుమార్ భారతి, ఉత్తర కమాండ్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ, వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ నాగేశ్ కపూర్, మాజీ వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ నర్మదేశ్వర్ తివారీలకు 'సర్వోత్తమ్ యుద్ధ సేవా మెడల్' ప్రదానం చేశారు. యుద్ధం, సైనిక ఘర్షణలు లేదా శత్రుత్వ పరిస్థితుల్లో అత్యంత విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ అత్యున్నత సైనిక పురస్కారం అందజేస్తారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ గత ఏడాది మే 7న చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై కచ్చితమైన దాడులు నిర్వహించింది. ఈ ఆపరేషన్‌కు సంబంధించి నిర్వహించిన త్రివిధ దళాల సంయుక్త మీడియా సమావేశాల్లో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవధేశ్ కుమార్ భారతి కీలక ప్రతినిధులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నౌకాదళాధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, పశ్చిమ నౌకాదళ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ వత్సాయన్, చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్‌లకు 'పరమ్ విశిష్ట సేవా మెడల్' అందజేశారు. దేశ తదుపరి ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించనున్న ప్రస్తుత ఆర్మీ వైస్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్, వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తీ తదితరులకు 'ఉత్తమ్ యుద్ధ సేవా మెడల్' ప్రదానం చేశారు. ధీరజ్ సేథ్ జూన్ 30 మధ్యాహ్నం నుంచి భారత సైన్యాధిపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

మార్టినెల్లి మ్యాజిక్

• ప్రీక్వార్టర్స్‌లోకి బ్రెజిల్ • జపాన్‌పై 2–1తో ఉత్కంఠభరిత గెలుపు



హ్యూస్టన్: చివరి క్షణం వరకు ఉత్కంఠ రేపిన పోరులో గాబ్రియెల్ మార్టినెల్లి ఇంజరీ టైమ్‌లో చేసిన అద్భుత గోల్‌తో ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ బ్రెజిల్ ఫిఫా ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ప్రీక్వార్టర్స్ (రౌండ్–16)లోకి అడుగు పెట్టింది. సోమవారం జరిగిన రౌండ్–32 మ్యాచ్‌లో జపాన్‌పై 2–1 గోల్స్ తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ 29వ నిమిషంలో కైషు సానో గోల్‌తో జపాన్‌కు తొలి ఆధిక్యం లభించింది. ఆ తర్వాత దూకుడును పెంచిన బ్రెజిల్ రెండార్ధంలో ఆధిపత్యం చెలాయించింది. 56వ నిమిషంలో గాబ్రియెల్ మగల్హేస్ అందించిన కార్నర్‌ను కాసెమిరో అద్భుత హెడర్‌తో గోల్‌గా మలిచి స్కోరును 1–1తో సమం చేశాడు. ఆ తర్వాత వినీసియస్ జూనియర్ సహా బ్రెజిల్ ఆటగాళ్లు వరుస దాడులు చేసినా జపాన్ గోల్‌కీపర్ జియోన్ సుజుకి అద్భుత సేవ్‌లతో జట్టును కాపాడాడు. నిర్ణీత 90 నిమిషాలు ముగిసే సరికి ఇరు జట్లు సమంగా నిలవడంతో మ్యాచ్ అదనపు సమయానికి వెళ్లేలా కనిపించింది. అయితే రెండార్ధంలో ప్రత్యామ్నాయ ఆటగాడిగా బరిలోకి దిగిన మార్టినెల్లి ఇంజరీ టైమ్ ఆరో నిమిషంలో బంతిని గోల్‌పోస్ట్‌లోకి పంపి బ్రెజిల్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

ఇంకా మెరుగైన ఆటతీరు అవసరం

విజయం అనంతరం బ్రెజిల్ ప్రధాన కోచ్ కార్లో అన్సెలొట్టి మాట్లాడుతూ, మార్టినెల్లి మైదానంలోకి వచ్చిన ప్రతిసారీ తన దూకుడు, వేగంతో మ్యాచ్‌పై ప్రభావం చూపగలడని తమకు తెలుసని చెప్పారు. జట్టు మంచి ప్రదర్శన చేస్తున్నప్పటికీ ఇంకా మెరుగైన ఆటతీరు కనబర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ విజయంతో బ్రెజిల్ రౌండ్–16లో ఐవరీ కోస్ట్–నార్వే మ్యాచ్ విజేతతో తలపడనుంది. మరోవైపు ప్రపంచకప్ నాకౌట్ దశలో తొలి విజయాన్ని నమోదు చేయాలన్న జపాన్ ఆశలు మరోసారి నెరవేరకుండా పోయాయి. 2018, 2022 ప్రపంచకప్‌ల మాదిరిగానే ఈసారి కూడా ఆధిక్యంలో ఉన్నప్పటికీ విజయాన్ని నిలబెట్టుకోలేక నిష్క్రమించింది.

చెక్ రిపబ్లిక్ కోచ్ పదవికి కౌబెక్ రాజీనామా

ప్రాగ్: ప్రపంచకప్‌లో చెక్ రిపబ్లిక్ జట్టు పేలవ ప్రదర్శన అనంతరం ప్రధాన కోచ్ మిరోస్లావ్ కౌబెక్ తన పదవికి రాజీనామా చేశారు. జట్టు వైఫల్యానికి పూర్తి బాధ్యత తనదేనని అంగీకరిస్తూ ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. చెక్ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిడ్ ట్రుండా కూడా పరస్పర అంగీకారంతోనే రాజీనామాను ఆమోదించినట్లు వెల్లడించారు. ప్రపంచకప్‌లో దక్షిణ కొరియా, మెక్సికో చేతిలో వరుస ఓటములు చవిచూసిన చెక్ రిపబ్లిక్, దక్షిణాఫ్రికాతో డ్రా మాత్రమే చేయగలిగింది. ఫలితంగా గ్రూప్–ఏలో కేవలం ఒక్క పాయింట్‌తో చివరి స్థానంలో నిలిచి తొలి దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ నిరాశాజనక ఫలితాల నేపథ్యంలో బాధ్యతను స్వీకరిస్తూ కౌబెక్ పదవికి వీడ్కోలు పలికారు. వాస్తవానికి ప్రపంచకప్ ముగిసిన అనంతరం కూడా తాను కోచ్‌గా కొనసాగేందుకు సిద్ధంగా ఉన్నట్లు కౌబెక్ ప్రకటించారు. జట్టు జనరల్ మేనేజర్ పావెల్ నెడ్వెడ్ కూడా ఆయనపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే తనపై కొంతకాలంగా అసత్య ప్రచారం, నిరాధార ఆరోపణలు జరుగుతున్నాయని, అలాంటి వాతావరణంలో జాతీయ జట్టుకు సమర్థవంతంగా సేవలందించడం సాధ్యం కాదని భావించి రాజీనామా చేస్తున్నట్లు కౌబెక్ స్పష్టం చేశారు. 74 ఏళ్ల కౌబెక్ గత డిసెంబరులో రెండున్నరేళ్ల ఒప్పందంతో చెక్ జట్టు బాధ్యతలు చేపట్టారు. ఆయన సారథ్యంలో ఐర్లాండ్, డెన్మార్క్‌లపై ప్లేఆఫ్ విజయాలు సాధించిన చెక్ రిపబ్లిక్ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ప్రపంచకప్‌కు అర్హత సాధించడం విశేషం.

ఖమ్మంపై హైదరాబాద్ విజయం

ప్రజానావ, హైదరాబాద్: టీజీ20 లీగ్‌లో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఖమ్మం ఏసెన్‌పై 56 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన హైదరాబాద్ ప్రత్యర్థికి ఏ దశలోనూ అవకాశం ఇవ్వలేదు.టాస్ అనంతరం తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 211 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. అభిరథ్ రెడ్డి 26 బంతుల్లో 59 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, గణేశ్ గదుగు 21 బంతుల్లో 44, అన్వీత్ రెడ్డి 32 పరుగులతో కీలక సహకారం అందించారు. ఖమ్మం బౌలర్లలో వేద్ రెడ్డి (2/24), సహేంద్ర (2/35) రెండేసి వికెట్లు తీశారు.212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఖమ్మం ఏసెన్ ఆరంభం నుంచే తడబడింది. శ్రీనికేత్ (3/28), అజయ్ దేవ్ గౌడ్ (2/36) కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తూ వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టడంతో ఖమ్మం కోలుకోలేకపోయింది. రెండో ఓవర్లోనే సాయికృష్ణా రెడ్డి వికెట్‌తో శ్రీనికేత్ వికెట్ల పతనానికి శ్రీకారం చుట్టాడు. అనంతరం వాఫీ కాచి, మయాంక్ గుప్తా, మికిల్ జైస్వాల్, ప్రజ్ఞయ్ తక్కువ స్కోర్లకే వెనుదిరిగారు.ఒకవైపు వికెట్లు పడుతున్నా హిమతేజ మాత్రం ఒంటరి పోరాటం చేశాడు. 44 బంతుల్లో 64 పరుగులు చేసి జట్టును నిలబెట్టే ప్రయత్నం చేసినా, అజయ్ దేవ్ గౌడ్ బౌలింగ్‌లో అవుట్ కావడంతో ఖమ్మం ఆశలు అవిరయ్యాయి.



తొలి సెట్ ఓడినా!

వింబుల్డన్ తొలి రౌండ్‌ను ఘనంగా ఆరంభించిన సిన్నర్

• కెక్మనోవిచ్‌పై ఐదు సెట్ల విజయం
• రెండో రౌండ్‌లోకి దూసుకెళ్లిన డిఫెండింగ్ చాంపియన్

లండన్: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ టైటిల్ రక్షణను ప్రపంచ నంబర్–1, డిఫెండింగ్ చాంపియన్ జానిక్ సిన్నర్ విజయంతో ఆరంభించాడు. తొలి రౌండ్‌లో సెర్బియాకు చెందిన మియోమిర్ కెక్మనోవిచ్ నుంచి ఊహించని ప్రతిఘటన ఎదురైనా, చివరికి 4–6, 6–3, 6–7 (6), 6–2, 6–3తో విజయం సాధించి రెండో రౌండ్‌కు అర్హత సాధించాడు. మూడు గంటల 30 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్ అభిమానులకు ఉత్కంఠభరిత పోరును అందించింది. మ్యాచ్ ఆరంభంలోనే లయ కోల్పోయిన సిన్నర్ తొలి సెట్‌ను చేజార్చుకున్నాడు. రెండో సెట్‌ను గెలిచి సమం చేసినా, మూడో సెట్ టైబ్రేక్‌లో మళ్లీ వెనుకబడ్డాడు. అయితే నాలుగో, ఐదో సెట్లలో అద్భుత ఆటతీరును ప్రదర్శించి ప్రత్యర్థికి అవకాశమే ఇవ్వకుండా మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. మూడో సెట్ సందర్భంగా బంతిని అందుకునే ప్రయత్నంలో కోర్టుపై జారి పడిన సిన్నర్ కాసేపు నొప్పితో ఇబ్బంది పడ్డాడు. అయినప్పటికీ ఎలాంటి వైద్య చికిత్స తీసుకోకుండా ఆటను కొనసాగించి తన పోరాట స్ఫూర్తిని చాటాడు. మ్యాచ్ ముగిసే సమయానికి కుడి షూలో రక్తం కనిపించగా, అది గోరు గాయం మాత్రమేనని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సిన్నర్ తెలిపాడు. ఈ సీజన్‌లో గడ్డి కోర్టుపై ఇదే తన తొలి మ్యాచ్ కావడంతో ప్రారంభంలో కొంత ఒత్తిడిగా అనిపించిందని, కానీ క్రమంగా ఆటపై పట్టు సాధించి విజయాన్ని అందుకున్నానని మ్యాచ్ అనంతరం సిన్నర్ చెప్పాడు.

52 అనవసర తప్పిదాలు..

ఈ మ్యాచ్‌లో సిన్నర్ 72 విన్నర్లు, 31 ఏస్‌లతో సర్వీస్‌లోనూ, దూకుడైన షాట్లలోనూ ఆధిపత్యం చాటాడు. అయితే 52 అనవసర తప్పిదాలు చేయడం కొంత ఆందోళన కలిగించినా, కీలక సమయాల్లో నిలకడగా ఆడి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. కెక్మనోవిచ్‌పై కెరీర్‌లో ఇది వరుసగా ఐదో విజయం కావడం విశేషం.

పరుగుల వరదే విమర్శలకు సమాధానం

• రోహిత్‌కు ఇంగ్లండ్ సిరీస్ అగ్నిపరీక్షలాంటిది: సునీల్ గవాస్కర్



ముంబై: వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్‌కు ముందు ఇంగ్లండ్‌తో ఆడనున్న మూడు వన్డేల సిరీస్ భారత కెప్టెన్ రోహిత్ శర్మకు కీలక వేదికగా మారనుందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ఈ సిరీస్‌లో నిలకడైన ప్రదర్శనతో 2027 ప్రపంచకప్‌లోనూ భారత్‌కు ఓపెనర్‌గా తానే సరైన ఎంపికనని రోహిత్ నిరూపించుకోవచ్చని చెప్పారు. జులై 14 నుంచి 19 వరకు ఇంగ్లండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో రోహిత్‌తో పాటు విరాట్ కోహ్లీ (అందుబాటులో ఉంటే) మళ్లీ భారత జట్టుకు ఆడనున్నారు. ప్రస్తుతం వీరిద్దరూ భారత్‌కు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రోహిత్‌పై చర్చలు కొత్తేమీ కావని, జట్టులో తన స్థానం గురించి అతడికి పూర్తి అవగాహన ఉందని గవాస్కర్ అన్నారు. ప్రపంచకప్ వరకు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిరంతరం పరుగులు చేయడమే అతడి లక్ష్యంగా ఉండాలని సూచించారు. రోహిత్ ప్రతిభ, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుంటే ఒత్తిడికి లొంగే ఆటగాడు కాదని, ఇంగ్లండ్ పర్యటన అతడి సామర్థ్యాన్ని మరోసారి నిరూపించుకునే చక్కటి అవకాశం అని పేర్కొన్నారు. భారత క్రికెటర్లపై పరిశీలన ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుందని గవాస్కర్ అన్నారు. అంతర్జాతీయ అరంగేట్రం చేసిన క్షణం నుంచే ఆటగాళ్లపై విమర్శలు, విశ్లేషణలు మొదలవుతాయని, సీనియర్ ఆటగాళ్లు వాటిని ఎదుర్కోవడం అలవాటుగా మార్చుకున్నారని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో నిలకడగా పరుగులు చేయడం, క్యాచ్‌లు అందుకోవడం, జట్టుకు అనుభవంతో మార్గనిర్దేశం చేయడమే వారికి సరైన సమాధానమని వ్యాఖ్యానించారు. 35ఏళ్లు దాటిన తర్వాత ఆటగాళ్ల విషయంలో ప్రధానంగా ఫిటెనెస్, శారీరక సామర్థ్యంపైనే దృష్టి ఉంటుందని, రోహిత్, కోహ్లీ వంటి అనుభవజ్ఞులు ఆ పరీక్షను విజయవంతంగా ఎదుర్కోగలరనే నమ్మకం తనకుందని గవాస్కర్ తెలిపారు. అలాగే ప్రస్తుత భారత వైట్‌బాల్ జట్టుకు దీర్ఘకాలం ప్రపంచ క్రికెట్‌పై ఆధిపత్యం చెలాయించే సామర్థ్యం ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని, సీజన్ ముగిసిన తర్వాతే అతడు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని భావించానన్నారు.

Business బిజినెస్

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కొత్త చైర్మన్‌గా రాజీవ్ కుమార్

• మాజీ ఆర్థిక కార్యదర్శికి బోర్డు ఆమోదం
• ఆర్‌బీఐ అనుమతి తర్వాత బాధ్యతల స్వీకరణ



న్యూఢిల్లీ: దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కొత్త చైర్మన్‌గా మాజీ కేంద్ర ఆర్థిక కార్యదర్శి రాజీవ్ కుమార్‌ను నియమించాలని బ్యాంకు డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది. ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్న అతను చక్రవర్తి మార్చిలో నైతిక కారణాలను చూపుతూ రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో రాజీవ్ కుమార్‌ను ఎంపిక చేసింది. బ్యాంకు రెగ్యులేటరీ దాఖలాలో తెలిపిన వివరాల ప్రకారం, రాజీవ్ కుమార్‌ను జూన్ 30 నుంచి నాలుగేళ్లపాటు స్వతంత్ర డైరెక్టర్‌గా నియమించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. అలాగే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అనుమతికి లోబడి మూడేళ్లపాటు పార్ట్‌టైమ్ చైర్మన్‌గా నియమించాలన్న ప్రతిపాదనకూ ఆమోదం లభించింది. 2017 నుంచి 2020 వరకు కేంద్ర ఆర్థిక సేవల విభాగ కార్యదర్శిగా పనిచేసిన రాజీవ్ కుమార్, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రక్షాళనలో కీలక పాత్ర పోషించారు. మొండి బకాయిల (ఎన్‌పీఏలు) గుర్తింపు, పరిష్కారం, బ్యాంకుల పునర్మూలధనీకరణ, సంస్కరణలు అనే '4ఆర్ వ్యూహం' ద్వారా ప్రభుత్వ రంగ బ్యాంకులను లాభాల బాట పట్టించడంలో ఆయన చేసిన కృషికి గుర్తింపు లభించింది. ఆయన హయాంలో రూ.3 లక్షల కోట్లకుపైగా మూలధనాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులకు అందించడంతో పాటు, 27 బ్యాంకులను విలీనం చేసి 12 బలమైన బ్యాంకులుగా పునర్వ్యవస్థీకరించారు.

భౌగోళిక ఉద్రిక్తతలు.. మార్కెట్లకు షాక్

• అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం.. 370 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
• ఐటీ, ఆటో, చమురు షేర్లలో అమ్మకాల ఒత్తిడి



ముంబై: అమెరికా–ఇరాన్ మధ్య తాజా భౌగోళిక ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరల పెరుగుదల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఐటీ, ఆటో, చమురు రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి, లాభాల స్వీకరణ కూడా సూచీల పతనానికి కారణమయ్యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 372.10 పాయింట్లు (0.48 శాతం) క్షీణించి 76,728.37 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో 478.72 పాయింట్లు వరకు పడిపోయింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 109.75 పాయింట్లు (0.46 శాతం) నష్టపోయి 23,946.25 వద్ద స్థిరపడింది. అమెరికా–ఇరాన్ మధ్య తాజా దాడులు, అనంతరం చర్చలకు అంగీకారం లభించినప్పటికీ పరిస్థితిపై ఇంకా అనిశ్చితి కొనసాగుతుండటంతో పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించినట్లు మార్కెట్ నిపుణులు తెలిపారు. సెన్సెక్స్‌లో కోటక్ మహీంద్రా బ్యాంక్ అత్యధికంగా 3.24 శాతం క్షీణించింది. బ్యాంకు ఎండీ, సీఈఓ అశోక్ వాస్వానీ తన పదవీకాలం ముగిసిన తర్వాత తిరిగి బాధ్యతలు చేపట్టబోనని ప్రకటించడం షేరుపై ప్రభావం చూపింది. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, లార్సన్ అండ్ టూబ్రో షేర్లు కూడా నష్టాల్లో ముగిశాయి. మరోవైపు ఎటర్నల్, ట్రెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎన్‌టీపీసీ షేర్లు లాభపడ్డాయి. సెక్టార్ల వారీగా చూస్తే ఆటో సూచీ 2.11 శాతం, ఫోకస్డ్ ఐటీ 1.53 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.40 శాతం, ఐటీ 1.04 శాతం క్షీణించాయి.

అయితే హెల్త్‌కేర్, యుటి లిటీస్, క్యాపిటల్ గూడ్స్, విద్యుత్ రంగాల షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 73.09 డాలర్లకు చేరి 1.51 శాతం పెరిగింది. ఇదే సమయంలో ఆసియా మార్కెట్లలో మిశ్రమ ధోరణి కనిపించగా, యూరప్ మార్కెట్లు కూడా నష్టాలతో ట్రేడయ్యాయి.

మొదటిసారి లాభాల బాటలో పేయూ

• 2025–26లో 18 మిలియన్ డాలర్ల నిర్వహణ లాభం
• తక్కువ మార్జిన్ వ్యాపారాల నుంచి వైదొలగడమే కీలక కారణం



న్యూఢిల్లీ: దచ్ పెట్టుబడి సంస్థ ప్రోసస్‌కు చెందిన డిజిటల్ చెల్లింపుల సంస్థ పేయూ తన చరిత్రలో తొలిసారిగా నిర్వహణ (ఆపరేషనల్) లాభాలను నమోదు చేసింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలో 18 మిలియన్ డాలర్ల (సుమారు రూ.155 కోట్ల) లాభాన్ని ఆర్జించినట్లు సంస్థ సోమవారం వెల్లడించింది. తక్కువ మార్జిన్ కలిగిన వ్యాపారాల నుంచి వైదొలగడం, లాభదాయక సేవలపై దృష్టి కేంద్రీకరించడం ఈ ఫలితాలకు ప్రధాన కారణమని తెలిపింది. ప్రోసస్ వెల్లడించిన వివరాల ప్రకారం, పేయూ వార్షిక ఆదాయం 13 శాతం పెరిగి 781 మిలియన్ డాలర్లకు (సుమారు రూ.7,379 కోట్లు) చేరింది. మొత్తం చెల్లింపుల విలువ 90 బిలియన్ డాలర్లను దాటగా, చెల్లింపుల విభాగం ఆదాయం 577 మిలియన్ డాలర్లకు చేరింది. క్విక్ కామర్స్, యూపీఐ ఆధారిత చెల్లింపులు, బిల్ పేమెంట్లలో వృద్ధి నమోదు కావడంతో పాటు ఒక్కో లావాదేవీ వ్యయం తగ్గడం కూడా లాభదాయకతకు దోహదపడింది.

వ్యక్తిగత రుణాలకు గడువు పొడిగింపు

• కొత్త సౌకర్యాన్ని ప్రకటించిన బజాజ్ ఫైనాన్స్ • రూ.55 లక్షల వరకు కొలేటరల్ లేకుండానే రుణం

పుణె: వినియోగదారుల ఆర్థిక అవసరాలను మరింత సులభంగా తీర్చే లక్ష్యంతో వ్యక్తిగత రుణాల (పర్సనల్ లోన్స్) చెల్లింపు గడువును గరిష్ఠంగా 108 నెలలకు పొడిగించినట్లు బజాజ్ ఫైనాన్స్ ప్రకటించింది. ఈ నిర్ణయంతో అర్హులైన రుణగ్రహీతలు తమ నెలవారీ ఈఎంఐలను ఆర్థిక సామర్థ్యానికి అనుగుణంగా నిర్ణయించుకునే వెసులుబాటు పొందనున్నారు. బజాజ్ ఫైనాన్స్ అందిస్తున్న వ్యక్తిగత రుణాలు రూ.40 వేల నుంచి రూ.55 లక్షల వరకు లభిస్తాయి. ఎలాంటి ఆస్తిని తనఖా పెట్టాల్సిన అవసరం లేకుండా ఈ రుణాలను పొందవచ్చు. వార్షిక వడ్డీ రేటు 10 శాతం నుంచి ప్రారంభమై, వినియోగదారుడి క్రెడిట్ ప్రొఫైల్, అర్హత, రుణ మూల్యాంకనం తదితర అంశాల ఆధారంగా గరిష్ఠంగా 30 శాతం వరకు ఉండొచ్చని సంస్థ తెలిపింది. ఇంటి మరమ్మతులు, ఉన్నత విద్య, వివాహ ఖర్చులు, విదేశీ లేదా దేశీయ పర్యటనలు, వైద్య అత్యవసరాలు వంటి వ్యక్తిగత అవసరాల కోసం ఈ రుణాన్ని వినియోగించుకోవచ్చని వెల్లడించింది. 12 నెలల నుంచి 108 నెలల వరకు చెల్లింపు గడువును ఎంచుకునే అవకాశం ఉండటంతో ఎక్కువ మొత్తంలో రుణం తీసుకునే వారికి నెలవారీ ఈఎంఐ భారం తగ్గి, ఆర్థిక ప్రణాళిక మరింత సులభమవుతుందని పేర్కొంది.

సులభతరంగా దరఖాస్తు

ఆన్‌లైన్ ద్వారా రుణానికి దరఖాస్తు చేసుకునే ప్రక్రియను కూడా సంస్థ సులభతరం చేసింది. రుణ అర్హతను పరిశీలించడం, వ్యక్తిగత వివరాలు నమోదు చేయడం, రుణ ప్రతిపాదనను ఎంపిక చేసుకోవడం, కేవైసీ ధ్రువీకరణ పూర్తి చేయడం వంటి దశలను పూర్తిచేసిన తర్వాత దరఖాస్తును పరిశీలిస్తారు. అర్హులైన వినియోగదారులకు అవసరమైన ప్రక్రియ పూర్తయితే 24 గంటల్లోపు రుణం మంజూరు చేసే అవకాశం ఉందని తెలిపింది. సౌకర్యవంతమైన చెల్లింపు గడువు, వేగవంతమైన రుణ మంజూరు, తక్కువ డాక్యుమెంటేషన్, డిజిటల్ దరఖాస్తు విధానం ద్వారా వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన రుణ సేవలను అందించడమే లక్ష్యమని బజాజ్ ఫైనాన్స్ వెల్లడించింది.



రూ.120 కోట్ల షేర్ బైబ్యాక్‌కు ఎస్ఐఎస్ బోర్డు ఆమోదం

2017లో లిస్టింగ్ తర్వాత ఐదో బైబ్యాక్ కార్యక్రమం


• ఒక్కో షేరుకు గరిష్ఠంగా రూ.478.50 చెల్లింపు • మొత్తం 25 లక్షల షేర్ల కొనుగోలు లక్ష్యం

న్యూఢిల్లీ: సెక్యూరిటీ, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సేవల సంస్థ ఎస్ఐఎస్ లిమిటెడ్ రూ.120 కోట్ల విలువైన షేర్ బైబ్యాక్‌కు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. 2017లో స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అయిన తర్వాత సంస్థ చేపడుతున్న ఐదో బైబ్యాక్ కార్యక్రమం ఇదే. కంపెనీ బోర్డు ఒక్కో ఈక్విటీ షేరును గరిష్ఠంగా రూ.478.50 ధరకు తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇది జూన్ 25 ముగింపు ధరతో పోలిస్తే 10 శాతం ప్రీమియం. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 25 లక్షల షేర్లను తిరిగి కొనుగోలు చేసే అవకాశం ఉందని, తుది సంఖ్య బైబ్యాక్ ధరతో పాటు ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుందని కంపెనీ తెలిపింది. నియంత్రణ సంస్థలు, వాటాదారుల ఆమోదం లభించిన అనంతరం ఈ బైబ్యాక్ అమల్లోకి రానుంది. ఈ కార్యక్రమం పూర్తయితే డివిడెండ్లు, బైబ్యాక్‌ల రూపంలో 2017లో లిస్టింగ్ అయినప్పటి నుంచి వాటాదారులకు సంస్థ తిరిగి చెల్లించిన మొత్తం సుమారు రూ.720 కోట్లకు చేరనుంది. ఇప్పటివరకు నాలుగు బైబ్యాక్‌ల ద్వారా సుమారు రూ.420 కోట్లు, డివిడెండ్ల రూపంలో రూ.180 కోట్లు కలిపి మొత్తం రూ.600 కోట్లను వాటాదారులకు అందజేసినట్లు సంస్థ వెల్లడించింది.



తాజా బైబ్యాక్‌తో మరో రూ.120 కోట్లు చెల్లించనున్నట్లు పేర్కొంది. సంస్థ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ రితురాజ్ కిశోర్ సిన్హా మాట్లాడుతూ, లిస్టింగ్ తర్వాత ఇప్పటివరకు దాదాపు 86 లక్షల షేర్లను బైబ్యాక్ చేశామని తెలిపారు. అదనపు మూలధనాన్ని వాటాదారులకు తిరిగి అందించే అవకాశాలను భవిష్యత్తులోనూ పరిశీలిస్తామని చెప్పారు. ఈ బైబ్యాక్ ద్వారా ఒక్కో షేరుపై లాభదాయకత (ఈపీఎస్), మూలధనంపై రాబడి (ఆర్‌వోసీ) మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.

‘ఫౌజీ’ రిలీజ్ డేట్‌పై ఊహాగానాలు



రెబెల్ స్టార్ ప్రభాస్, దర్శకుడు హను రాఘవపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక పీరియడ్ డ్రామా ‘ఫౌజీ’పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని డిసెంబర్ 3న విడుదల చేసేందుకు మైత్రీ మూవీ మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇటీవల విడుదలైన ‘రాజా సాబ్’ ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ప్రభాస్ అభిమానులు ‘ఫౌజీ’పై మరింత ఆశలు పెట్టుకున్నారు. అయితే ఇప్పటివరకు టైటిల్ గ్లింప్స్ మినహా చిత్రానికి సంబంధించి పెద్దగా అప్‌డేట్లు రాకపోవడంతో గ్రౌండ్ లెవెల్‌లో ఆశించిన స్థాయిలో బజ్ కనిపించడం లేదనే చర్చ సినీ వర్గాల్లో సాగుతోంది. పాన్–ఇండియా స్థాయిలో మరింత క్రేజ్ తీసుకురావాలంటే ‘పెద్ది’, ‘ది ప్యారడైజ్’ చిత్రాల మాదిరిగానే ‘ఫౌజీ’ నుంచి కూడా త్వరలో ఒక చార్ట్‌బస్టర్ సాంగ్ విడుదల చేయాలని అభిమానులు సోషల్ మీడియాలో కోరుతున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే దేశభక్తి, ప్రేమకథ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభాస్ తొలిసారిగా సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. హీరోయిన్‌గా ఇమాన్వి నటిస్తుండగా, ప్రముఖ నటులు మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, జయప్రద కీలక పాత్రల్లో కనిపించనున్నారు. హను రాఘవపూడి ప్రత్యేకమైన ఎమోషనల్ కథన శైలిలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రభాస్ బాక్సాఫీస్ స్థాయిని మరోసారి నిరూపిస్తుందని అభిమానులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

బ్లడీ రోమియోపై క్రేజీ బజ్



నాచురల్ స్టార్ నాని, దర్శకుడు సుజీత్ కాంబినేషన్‌లో రూపొందనున్న స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘బ్లడీ రోమియో’పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ–ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో తాజాగా మరో ఆసక్తికర సమాచారం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. సినిమా ఇంటర్వెల్ భాగంలో అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను దర్శకుడు సుజీత్ ప్లాన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఎగురుతున్న విమానంలో ఈ ఫైట్ సన్నివేశాన్ని అత్యంత గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కించనున్నారని సమాచారం. అంతేకాకుండా, సినిమాలో వచ్చే కీలక ట్విస్ట్‌కు ఈ యాక్షన్ ఎపిసోడ్ ప్రధాన లీడ్‌గా ఉండబోతుందని, మొత్తం చిత్రంలోనే ఈ సన్నివేశం ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సినీ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఇక ఈ చిత్రంలో ఎక్కువ భాగం షూటింగ్‌ను లండన్‌లో నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సుజీత్ అండ్ టీమ్ అక్కడి లొకేషన్లను కూడా ఖరారు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం నాని ‘ది ప్యారడైజ్’ చిత్రంలో నటిస్తుండగా, ఆ సినిమా విడుదలైన వెంటనే ‘బ్లడీ రోమియో’ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ ఏడాది దసరా తర్వాత ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని తెలుస్తోంది. అలాగే 2027 వేసవి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాలో మాలీవుడ్ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నాడు.

సినిమాలకు జేజమ్మ దూరంకానుందా?



టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి కెరీర్ గురించి ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ‘అరుంధతి’లో తన నటనతో ప్రేక్షకులను భయపెట్టినా, ‘బాహుబలి’లో దేవసేనగా తన రాజసాన్ని చాటినా, ‘భాగమతి’తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకున్నా.. ప్రతి పాత్రలో ప్రత్యేకతను చూపిస్తూ అనుష్క తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకుంది. ‘సూపర్’ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన అనుష్క, తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ముఖ్యంగా లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో స్టార్ హీరోలకు ఏమాత్రం తగ్గకుండా భారీ క్రేజ్ సంపాదించుకుంది. అయితే గత కొంతకాలంగా ఆమె సినిమాల సంఖ్య గణనీయంగా తగ్గడంతో పాటు, త్వరలో టాలీవుడ్‌కు పూర్తిగా గుడ్‌బై చెప్పనుందనే ప్రచారం కూడా వినిపిస్తోంది. ‘బాహుబలి’ సిరీస్ ద్వారా భారతీయ సినీ పరిశ్రమలో అరుదైన స్థాయిలో గుర్తింపు పొందిన అనుష్క, ఆ విజయంతో మరింత ఎత్తుకు చేరుతుందని అందరూ భావించారు. అయితే అందరి అంచనాలకు భిన్నంగా ఆమె సినిమా జోరు క్రమంగా తగ్గింది. గతేడాది ‘ఘాటి’ చిత్రంలో తనదైన నటనతో మెప్పించిన ఆమె ప్రస్తుతం మలయాళంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ‘కథనార్’ చిత్రంలో నటిస్తోంది. అయితే సినిమాలు చేస్తున్నప్పటికీ, గతంలోలా అనుష్క యాక్టివ్‌గా కనిపించడం లేదన్న అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. సినిమా ప్రమోషన్స్ మినహా సోషల్ మీడియాలో కూడా ఆమె పెద్దగా కనిపించడం లేదు. అలాగే పబ్లిక్ ఈవెంట్లు, మీడియా ఇంటరాక్షన్లు, ఇంటర్వ్యూలకు కూడా దూరంగా ఉంటుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది. ప్రస్తుతం అనుష్కను బయట చూడటం కూడా చాలా అరుదుగా మారిందని సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మరోవైపు, ఈ పరిస్థితికి ‘సైజ్ జీరో’ చిత్రం కూడా ఒక కారణమై ఉండొచ్చనే అభిప్రాయం అభిమానుల్లో వ్యక్తమవుతోంది. ఆ సినిమాలో పాత్ర కోసం పూర్తిగా అంకితభావంతో పనిచేసిన అనుష్క, ఎలాంటి కృత్రిమ పద్ధతులు అనుసరించకుండా సహజంగానే బరువు పెరిగింది. అయితే ఆ తర్వాత తిరిగి మునుపటి లుక్‌లోకి రావడానికి ఆమె ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. కఠినమైన వ్యాయామాలు, ప్రత్యేక డైట్లు అనుసరించినప్పటికీ ఆశించిన ఫలితం దక్కలేదని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల ‘బాహుబలి టార్చ్ బేరర్’కు సంబంధించిన ఒక వీడియోలో అనుష్క కనిపించడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఆ వీడియో కూడా గత ఏడాది చిత్రీకరించినదేనని తెలియడంతో ప్రస్తుతం అనుష్క ఎలా ఉన్నారన్న విషయంపై అభిమానుల్లో ఆసక్తి కొనసాగుతోంది.

‘రౌడీ జనార్దన’లో స్పెషల్ సాంగ్



విజయ్ దేవరకొండ హీరోగా దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న ‘రౌడీ జనార్దన’ చిత్రంపై ఇప్పటికే సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన తాజా సమాచారం ప్రస్తుతం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాలో ప్రత్యేకంగా ఓ స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ పాటలో విజయ్ దేవరకొండతో కలిసి ఓ ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ స్టెప్పులు



వేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆ హీరోయిన్ ఎవరన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. దీంతో విజయ్ సరసన ఈ ప్రత్యేక పాటలో కనిపించబోయే హీరోయిన్ ఎవరనే అంశం ఆసక్తికరంగా మారింది. ఇక సినిమాలో వచ్చే ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో విజయ్ దేవరకొండ పూర్తి యాక్షన్ మోడ్‌లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆయనపై తెరకెక్కించే యాక్షన్ సన్నివేశాలు సినిమా మొత్తానికే ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని సమాచారం. స్టార్ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రంలో సీనియర్ హీరో రాజశేఖర్ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా రాజశేఖర్ పాత్ర, ఆయన లుక్ గతంలో ఎప్పుడూ కనిపించని విధంగా ఉండ బోతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొత్తంగా ‘రౌడీ జనార్దన’పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొ నగా, ఈ చిత్రం ఏ స్థాయిలో ఆక ట్టుకుంటుందో చూడాలి.

చివరి దశకు ‘సంబరాల ఏటి గట్టు’ షూటింగ్

మెగా హీరో సాయి దుర్గా తేజ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్–ఇండియా యాక్షన్ డ్రామా ‘సంబరాల ఏటి గట్టు’ చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. దర్శకుడు రోహిత్ కేపీ తెరకెక్కిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించిన ఫైనల్ షెడ్యూల్ తాజాగా హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ చివరి షెడ్యూల్‌లో ప్రధాన పాత్రలపై కీలకమైన ఎమోషనల్ మరియు యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు చిత్రబృందం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించింది. ప్రస్తుతం టాప్ టెక్నీషియన్ల సమక్షంలో ఈ సెట్‌లో షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇక ఈ చిత్రంలో తన పాత్ర కోసం సాయి దుర్గా తేజ్ పూర్తిగా కొత్త మేకోవర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. గతంలో ఎప్పుడూ కనిపించని విధంగా రా ఎనర్జీ, ఊరమాస్ అప్పీల్‌తో కూడిన లుక్‌లో ఆయన అలరించనున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తి పెంచేలా ఓ ప్రముఖ బాలీవుడ్ నటుడు కీలక పాత్రలో కనిపించనున్నాడని చిత్ర వర్గాలు వెల్లడించాయి. ‘హను–మాన్’ వంటి గ్లోబల్ హిట్ చిత్రాన్ని నిర్మించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో



నిర్మిస్తున్నారు. నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు లొకేషన్లలో ప్రధాన షెడ్యూల్‌లను పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఫైనల్ షెడ్యూల్ పూర్తైన వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులను ప్రారంభించనుంది. ఈ ఏడాది డిసెంబర్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

స్పిరిట్‌లో త్రుప్తి దిమ్రి?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రాల్లో అత్యధిక అంచనాలు నెలకొన్న సినిమాల్లో ‘స్పిరిట్’ ఒకటి. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం పవర్‌ఫుల్ కాప్ స్టోరీ నేపథ్యంలో రూపొందుతోంది. ఇప్పటికే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి త్రుప్తి దిమ్రి నటిస్తోంది. అయితే, తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర సమాచారం సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. త్వరలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో ఓ ప్రత్యేక పాటను చిత్రీకరించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్‌లో ప్రభాస్‌తో పాటు త్రుప్తి దిమ్రి మాత్రమే కాకుండా మరో బాలీవుడ్ బ్యూటీ కూడా కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పాటను అత్యంత గ్రాండ్ స్థాయిలో తెరకెక్కించేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ కొత్త షెడ్యూల్ కోసం భారీ సెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలుస్తోంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ‘స్పిరిట్’ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ బజ్‌ను సృష్టించింది. ఇందులో ప్రభాస్ లుక్ పూర్తిగా వైల్డ్ అండ్ మాస్ అవతార్‌లో ఉండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఇక సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్‌తో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా పూర్తి చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో టీ–సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అలాగే ‘స్పిరిట్’ ప్రధాన కథాంశం కూడా చాలా కొత్తగా ఉండబోతుందని, సందీప్ రెడ్డి వంగా నుంచి మరో వినూత్న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

నా విజయానికి భావోద్వేగ కథలే కారణం

బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ తన ఘాటైన వ్యాఖ్యలు, వివాదాస్పద అంశాలపై స్పందనలతో తరచూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. అలాగే సోషల్ మీడియాలో కూడా అభిమానులతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండే కంగనా, తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం, కెరీర్ ఎదుగుదలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. కంగనా మాట్లాడుతూ.. "చాలా కాలంగా నాపై ఎన్నో విమర్శలు వస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం నేను రాజకీయ నాయకురాలిగా కొనసాగుతున్నప్పటికీ, ఆ విమర్శలు మాత్రం తగ్గలేదు. కానీ హిందీ సినీరంగంలో నా దశాబ్దాల కెరీర్‌ను వెనక్కి తిరిగి చూసుకుంటే, నా ఎదుగుదలకు మనసును తాకే కథలే ప్రధాన కారణం అని నేను నమ్ముతున్నాను. నా కెరీర్‌లో అలాంటి కథలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాను. అందుకే నటీనటుల కంటే పాత్రలే గొప్పవని నేను విశ్వసిస్తాను అని పేర్కొంది. అలాగే మంచి పాత్రలు దక్కాలంటే సహనం,



ఓర్పు చాలా అవసరమని కంగనా అభిప్రాయపడింది. "కొన్ని సందర్భాల్లో స్టార్ హీరోల రొటీన్ సినిమాలకు కూడా నో చెప్పడం నేర్చుకోవాలి. అలాంటి నిర్ణయాల వల్ల కొన్నిసార్లు మనం విమర్శలకు గురికావచ్చు. అంతేకాకుండా, మనకు రావాల్సిన కొన్ని అవకాశాలు కూడా దూరం కావచ్చు. అయినప్పటికీ నచ్చని కథలను దూరంగా ఉంచడం ముఖ్యం. అప్పుడే సాధారణ హీరోయిన్‌ల జాబితాలో కాకుండా ప్రత్యేకమైన గుర్తింపు సాధించగలం. నేను కూడా నా కెరీర్‌ను అదే విధంగా నిర్మించుకున్నాను అని కంగనా వెల్లడించింది. సహజంగానే తన అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసే కంగనా రనౌత్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Published and Editor Owned by Adula Thirupathi, and Printed by vattemula Rama krishna, RK Printers Mig 11, Block No 16, Ground Floor 4, Baghlingampally, Hyderabad 500044. Telangana State. and Published from 16-11-13/A, saleemnagar colony, Malakpet, Hyderabad, Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TGTEL/25/A4244** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277